# మహిళలపై వేధింపులను నివారించడానికి కృషి



వివరాలు 4లో..

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
మంగళవారం 16, సెప్టెంబర్ 2025
www.prajajyothinews.com



- ప్రైవేట్ పాఠశాలలపై కొరవడిన అధికారుల నిఘా...
- నామ మాత్రంగా విద్యాశాఖ తనిఖీలు...

# ప్రశ్నార్ధకంగా మేధా విద్యార్థుల భవిష్యత్



సికింద్రాబాద్ సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి) పెద్ద ఎత్తున డ్రగ్స్ తయారు చేస్తున్న కేసులో ఓల్డ్ బోయినపల్లిలో సీజ్ అయిన మేధా పాఠశాలను బాలానగర్ విద్యాశాఖ అధికా రులు సోమవారం పరిశీలించి పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. మత్తు పదార్థాల తయారీ కేసులో బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మేధా పాఠశాలను బాల నగర్ విద్య శాఖ అధికారులు ఆదివారం సీజ్ చేసిన విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాఠశాల వద్దకు చేరుకుని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్ధకంగా మారడంతో అధికా రులు ప్రత్యామ్నాయ మార్గాలను చూపుతున్నామని బాలానగర్ మండల విద్యాధికారి హరిశ్చంద్ర తెలిపారు. ఈ విద్యా సంవత్సరం వృధా కాకుండా విద్యార్థులను ఇతర పాఠశాలలో చేర్పించేందుకు విద్యార్థులకు అవకాశం కల్పిస్తున్నట్లు ఆ దిశగా చర్యలు తీసుకు ంటున్నామని ఆయన తెలిపారు. పాఠశాల యాజమాన్యం అందుబాటులో లేకపో వడంతో పాఠశాల ఉపాధ్యాయులతో తల్లిదండ్రులతో చర్చించి ఓ నిర్ణయం తీసుకొని

వివరాలు 2లో..



వివరాలు 5లో..

# బిఆర్ఎస్ ప్రభుత్వం లోనే రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధి

- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఏ పార్టీలో ఉన్నారో ప్రజలకు బహిరంగంగా చెప్పాలి
- మూసి రివర్ బెడ్లో అక్రమ నిర్మాణాల జరుగుతుంటే హైడ్రాకు కనిపించదా
- పేదల ఇల్లు కూల్చడం, కార్పొరేట్ సంస్థలకు హైడ్రా రెడ్ కార్పెట్
- బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి పట్లోళ్ల కార్తిక్ రెడ్డి

# సైబర్ క్రైమ్ పై ప్రజలకు అవగాహన కల్పించాలి

జిల్లా ఎస్పీ కే, నారాయణ రెడ్డి,

- ధారూర్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ కే, నారాయణ రెడ్డి,
- పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదును సకాలంలో స్వీకరించి విచారణను వేగవంతం చేయాలి,
- ప్రజలతో మర్యాదపూర్వకంగా మెలగాలన్నారు,
- వికారాబాద్ జిల్లా ఎస్పీ కే, నారాయణ రెడ్డి,
- పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటిన ఎస్పీ,

వివరాలు11లో..



# పెన్షన్ లు పెంచే వరకు ప్రభుత్వాని వదలం

**- నినాదాలతో మారు మ్రోగిన తహసీల్దార్ కార్యాలయం,**
**- తహసీల్దార్ కార్యాలయని ముట్టడి,**
**- మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు పి.ఆనంద్ మాదిగ,**




**ధారూర్ సెప్టెంబర్ 15(ప్రజా జ్యోతి)** ఎన్నికల హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ 6000 రూపాయలకు ఇతర ఆసరా పెన్షన్లు 4 వేలకు తీవ్రవైకల్యం గల వికలాంగులకు పదిహేను వేల రూపాయలు వెంటనే ఇవ్వాలని హామీ ఇచ్చిన తేదీ నుండి బకాయిలతో సహా చెల్లించాలి. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న కొత్త పెన్షన్ దారులకు అందరికీ దరఖాస్తు చేసుకున్న తేదీ నుండి మంజూరు చేయాలి. ఏఐసిసిఎన్నికల హామీ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో వికలాంగులకు వెంటనే రాజకీయ రిజర్వేషన్ ప్రకటిస్తూ చట్ట సవరణ లేదా ఆర్డినెన్స్ ద్వారా నైనా అమలు చేయాలని మహా జన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు పి. ఆనంద్ మాదిగ, అన్నారు. సోమవారం నాడు మండల తాహసిల్దార్ కార్యాలయాని ముట్టడించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... వికలాంగుల రక్షణ చట్టాన్ని మరింత పటిష్టం చేయాలని ఎస్సీ అట్రాసిటీ ఆక్ట్ మాదిరిగా వారికి కఠినమైన సెక్షన్లను వారి సంక్షేమం కోసం తయారు చేయాలని అలాగే ఎన్నికల హామీ ప్రకారం అన్ని రకాల ఆర్టీసీ బస్సులలో ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలి. ఆర్టీసీలో నాలుగు శాతం బ్యాక్ క్లాస్ ఉద్యోగాలు భర్తీ చేయాలి, ఆర్టీసీ వ్యాపార సముదాయాలలో ఐదు శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి. యాదగిరిగుట్ట దేవస్థానం ఆధ్వర్యంలో ఒక వైఆర్డి ట్రస్ట్ ఏర్పాటు చేసి అవసరమైన స్థలం మరియు నిధులు కేటాయించి, ప్రారంభించాలని అయన అన్నారు. ఐకెపి మెప్మా ఏర్పాటు చేసి స్వయం సహాయక సంఘాలలో వికలాంగులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇచ్చి ప్రోత్సహించాలని ఆయా కారణాల వలన రుణాలు చెల్లించ లేఖ పోయిన గ్రూపుల అప్పులను మాఫీ చేసి ఆ గ్రూపులను పునరుద్ధరించాలి, అన్ని ప్రభుత్వ శాఖలు సంస్థలు స్థానిక సంస్థలలో ఐదు శాతం నిధులు వికలాంగుల వివిధ సంక్షేమ అభివృద్ధికి ఖర్చు చేయాలని. ఆర్థిక సహకారం విషయంగా రూ. 5 లక్షల నుంచి 15 లక్షల వరకు అవసరాన్ని బట్టి గ్రాంట్ రూపంలో స్వయం ఉపాధి పథకం కింద అర్హులైన వ్యక్తులకు అందించాలి. గ్రామ, మండల, నియోజకవర్గంలో, జిల్లా, రాష్ట్ర స్థాయిలో సంబంధిత అన్ని రకాల రంగాల వ్యక్తులు సంస్థల భాగస్వామ్యంతో చట్టం అమలుపై విడివిగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వికలాంగులకు అన్ని సంక్షేమ పథకాలలో గ్రామీణ ప్రాంతాలలో 1.5 నుండి 6 లక్షల పట్టణ ప్రాంతాల్లో 2 లక్షల నుండి 10 లక్షలకు ఆదాయ పరిమితి పెట్టాలి. ఉపాధి హామీ పథకంలో వికలాంగులకు 150 పని దినాల నుండి 200 దినాలకు కల్పించి తేలిక పాటి పనులు కేటాయించలని వివాహ ప్రోత్సాహక బహుమతులు రూ.లు 5 లక్షలకు పెంచాలి వికలాంగుల పిల్లలకు కార్పొరేట్ పాఠశాల కాలేజీలలో ఉచిత ప్రవేశాలు కల్పించాలి, అలాగే 18 సంవత్సరాల పైబడిన వికలాంగులకు చదువుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి మోటాట్రైజెడ్ వెహికల్స్ అందించాలని అలాగే నెలకు 15 లీటర్లు ఇస్తున్న పెట్రోల్ సబ్సిడీని పునరుద్ధరించి 30 లీటర్లకు పెంచాలని ప్రధాన డిమాండ్లతో నేడు వికలాంగుల హక్కుల పోరాట సమితి మరియు చేయూత పెన్షన్ల హక్కుల పోరాట సమితి, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి. మహాజన సోషలిస్ట్ పార్టి అనుబంధ సంఘాల మండల కమిటీ ఆధ్వర్యంలో తాహసిల్దార్ కార్యాలయం ముందు మహాధర్నా ప్రదర్శన చేసి నినాదాలు చేశారు. అక్టోబర్ 11న హైదరాబాద్ మహానగరంలో జరగబోయే చేయూత పెన్షన్ దారుల మరియు వికలాంగుల పెన్షన్ దారుల మహా గర్జన కార్యక్రమని లక్షలాది మందితో మహాగర్జన కార్యక్రమం నిర్వహించే లోపు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. పెన్షన్ పెంచే కార్యక్రమం తీసుకోకపోతే జరిగే పరిణామాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి బాధ్యత వహించాల్సి వస్తుందని గుర్తు చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పెన్షన్ దారుల సత్తా ఏంటో చూపించాల్సిన అవసరం వస్తుందని డిమాండ్ లతో వినతి పత్రం మండల తాసిల్దార్ కు అందజేసారు. ఈ కార్యక్రమంలో, వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల కమిటీ. మహాజన సోషలిస్ట్ పార్టీ మాదిగ రిజర్జివేషన్ పోరాట సమితి ప్రధాన కార్యదర్శి ధారూర్ మండలం ఇన్చార్జి స్వామిదాస్, మహాజన సోషలిస్ట్ పార్టి విభాగం జిల్లా అధ్యక్షురాలు అన్నపూర్ణ, తన్నేం నర్సింలు. మహాజన సోషలిస్ట్ పార్టి జిల్లా ఉపాధ్యక్షులు, వివెచ్ పిఎస్ నాయకురాలు అనురాధ. జె. లక్ష్మయ్య మాదిగ. తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలను నిర్వీర్యం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు:

**- నిరసన ధర్నాలో పాల్గొన్న జయలక్ష్మి**



**కోడంగల్ సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి న్యూస్:** కేంద్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేయడం కోసం నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని తీసుకురావడం ప్రమాదకరమైందని ఆ చట్టాన్ని వ్యతిరేకించవలసిన రాష్ట్ర ప్రభుత్వం దీనికి భిన్నంగా ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేసేందుకు ఎన్ ఈ పి ని అమలు చేయాలని నిర్ణయం చేయడం అత్యంత దుర్మార్గమని అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి అన్నారు, కోడంగల్ లోని రేవంత్ రెడ్డి ఇంటిని సోమవారం ముట్టడించాలని సీఐటీయూ ఇచ్చిన పిలుపులో భాగంగా కొడంగల్ నియోజకవర్గంతో పాటు, పరిగి, వికారాబాద్, తాండూర్, నారాయణపేట ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున అంగన్వాడి లు చేరుకున్నారు, అంతకుముందే అప్రమత్తమైన పోలీసులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లే రెండువైపులా బారికేడ్లు ఏర్పాటు చేశారు, పోలీసులకు తెలియకుండానే అంతకుముందు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి సమీపంలో ఉన్న పార్కు వెనకలకు చేరుకున్న సిఐటియు నాయకులు, అంగన్వాడీ టీచర్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటికి బయలుదేరగా గమనించిన పోలీసులు అక్కడికి చేరుకుని అడుకునేందుకు ప్రయత్నించిన తోపులాట మధ్య అంగన్వాడి కార్యకర్తలు, సిఐటియు నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి ముందు ప్రధాన గేటు వద్దకు చేరుకొని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ కదిలేదిలేదని బీస్మించారు, రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న ఎన్ఇ పిని రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు అప్పగించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడించారు, ముట్టడించిన సిఐటియు, అంగన్‌వాడీలపై పోలీసులు జులుం ప్రదర్శించడం తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది, మహిళలు అని చూడకుండా మగ పోలీసులు అంగన్వాడీ టీచర్లను పట్టుకొని బల ప్రయోగంతో అరెస్టు చేయడంతో పలు విమర్శలకు తావిచ్చింది, మహిళలని కూడా చూడకుండా కాళ్లు చేతులు పట్టి లాక్కెళ్లడంతో పలువురు గాయపడ్డారు, మేం మనుషులం కాదా? తమ ఇక్కట్లను ఏకరువు పెట్టేందుకు వచ్చిన అంగన్‌వాడీలు పోలీసుల తీరు పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు, అయినప్పటికీ ఏమాత్రం భయపకుండా అంగన్‌వాడీలు ఆందోళన కొనసాగించడంతో రెండు గంటలకు పైగా ఉద్రిక్తత కొనసాగింది, చివరకు పోలీసులు అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి, అంగన్వాడి నాయకురాలు నర్సమ్మ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్యలను పోలీసులు అరెస్టు చేసి హెల్పర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి, అంగన్వాడి జిల్లా నాయకురాలు నర్సమ్మ లతో పాటు కొంతమంది అంగన్వాడీ టీచర్లను అరెస్టు చేసి యాలాల పోలీస్ స్టేషన్ కు తరలించారు, సిఐటియు జిల్లా కార్యదర్శి రామకృష్ణ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్యలతో పాటు అంగన్వాడీ టీచర్లను కొడంగల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు, హెల్పర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడి టీచర్లు, కార్యకర్తలు కొద్దిరోజులుగా ప్రీ ప్రైమరీ పాఠశాలలను అంగన్వాడిలకు అప్పగించాలని పోరాటం చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందనా రావడం లేదన్నారు, మహిళా ఉద్యోగులు తామ గోడు వెల్లబోసుకున్న పెడచెవిన పెడుతుందన్నారు, ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీ ఇంగ్లీష్ మీడియం విద్య పేరుతో ఐదు సంవత్సరాల లోపు పిల్లలను విద్యాశాఖకు అప్పగించడం అన్యాయమన్నారు, ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వెనక్కితీసుకోవాలన్నారు, ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీవిద్యను అంగన్వాడి కేంద్రాల్లోనే నిర్వహించాలన్నారు, విద్యా బోధనా బాధ్యతను అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ కు ఇవ్వాలన్నారు, ఇంగ్లీష్ మీడియం విద్యకు వ్యతిరేకం కాదని ఐసిడిఎస్ వ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నాలు కొనసాగిస్తున్నాయన్నారు, ఆరు సంవత్సరాల లోపు పిల్లల మానసిక, శారీరక ఎదుగుదల లో కీలకపాత్ర పోషిస్తున్న ఐసీడీఎస్ వ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా ఉందన్నారు, ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు కావలసింది విద్య ఒకటే కాదని విద్య కంటే పౌష్టికాహారం అత్యంత ముఖ్యమైందన్నారు, 50 సంవత్సరాల క్రితం ఐసిడిఎస్ ఏర్పడిందన్నారు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయంతో శారీరక, మానసిక ఎదుగుదల అభివృద్ధి జరగకపోతే జీవితాంతం అంగవైకల్యంతో పిల్లలు బాధపడవలసి వస్తుందన్నారు, ప్రభుత్వాలు తీసుకుంటూన నిర్ణయంతో భావితరాల అభివృద్ధికి ఆటంకంగా మారుతున్నయన్నారు, ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ టీచర్లకు బోధించే బాధ్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు, కోడంగల్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఇంటి ముట్టడితో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఐసిడిఎస్ అధికారులతో చర్చలు జరిపేందుకు మంగళవారం సమయం కేటాయించారన్నారు.



## హిందీ భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించిన నవీన స్కూల్ యాజమాన్యం:



**కొడంగల్ సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి న్యూస్ :** కోడంగల్ పురపాలిక కేంద్రంలో గల నవీన ఆదర్శ ప్లే అండ్ హై స్కూల్ లో హిందీ భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు .. అంతకుముందు విద్యార్థిని విద్యార్థుల కు ప్రిన్సిపాల్ నరేష్ రాజ్ హిందీ భాష పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ప్రశ్నార్థకంగా మారిన మేధా పాఠశాల విద్యార్థుల భవిష్యత్....

### ప్రైవేట్ పాఠశాలలపై కొరవడిన అధికారుల నిఘా...

### నామ మాత్రంగా విద్యాశాఖ తనిఖీలు...



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)** పెద్ద ఎత్తున డ్రగ్స్ తయారు చేస్తున్న కేసులో ఓల్డ్ బోయినపల్లిలో సీజ్ అయిన మేధా పాఠశాలను బాలానగర్ విద్యాశాఖ అధికా రులు సోమవారం పరిశీలించి పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. మత్తు పదార్థాల తయారీ కేసులో బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మేధా పాఠశాలను బాల నగర్ విద్య శాఖ అధికారులు ఆదివారం సీజ్ చేసిన విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాఠశాల వద్దకు చేరుకుని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారడంతో అధికా రులు ప్రత్యామ్నాయ మార్గాలను చూపుతున్నామని బాలానగర్ మండల విద్యాధికారి హరిశ్చంద్ర తెలిపారు. ఈ విద్యా సంవత్సరం వృధా కాకుండా విద్యార్థులను ఇతర పాఠశాలలో చేర్పించేందుకు విద్యార్థులకు అవకాశం కల్పిస్తున్నట్లు ఆ దిశగా చర్యలు తీసుకు ంటున్నామని ఆయన తెలిపారు. పాఠశాల యాజమాన్యం అందుబాటులో లేకపో వడంతో పాఠశాల ఉపాధ్యాయులతో తల్లిదండ్రులతో చర్చించి ఓ నిర్ణయం తీసుకొని సంబందిత విద్యార్థులను సమీప పాఠశాలల్లో చేర్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎంఈఓ పేర్కొన్నారు. గడిచిన 10సంవత్సరాలుగా ఈ పాఠశాల నడుస్తుందని, పాఠశాలకు 7వ తరగతి వరకే అనుమతులున్నాయని, 8,9,10 తరగతులకు ప్రభుత్వ నుండి ఎలాంటి అనుమతులు లేవని, అయినా కూడా ఈ మూడు తరగతులు నడిపిస్తు విద్యార్థులను, ప్రభుత్వాన్ని పాఠశాల యాజమాన్యం మోసం చేస్తు వచ్చి డ్రగ్స్ తయారీ కేంద్రంగా పాఠశాలను మార్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం 63మంది విద్యార్థులు, 6గురు ఉపాధ్యాయులతో పాఠశాల నడిపిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే పాం శాల అనుమతులను రద్దు చేసే ప్రక్రియ ప్రారంభమైందని ఆయన తెలిపారు. కాగా 8 9 10 తరగతిలు నడిపించడానికి ఈ పాఠశాలకు ఎలాంటి అనుమతులు లేకపోవడంతో ఆయా తరగతులు చదువుతున్న విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. అయితే విద్యాశాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి వారికి కూడా ప్రత్యామ్నాయ మార్గాలు చూపిస్తామని అధికారులు తల్లిదండ్రులకు తెలిపారు.

**ప్రైవేట్ పాఠశాలలపై కొరవడిన అధికారుల నిఘా**

ప్రైవేట్ పాఠశాలలపై సకాలంలో విధ్యాశాఖ అధికారుల తనిఖీలు లేకపోవడంతో బోయినపల్లి ప్రాంతంలోని పలు పాఠశాలల్లో అసలు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితులు నెలకొన్నాయి. సంబందిత అధికారులు తూ తూ మంత్రంగా తనిఖీలు నిర్వహిస్తుండడంతో కొన్ని పాఠశాలల్లో అసలు ఏ తరగతి వరకు అనుమతులు ఉన్నాయో కూడా విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియని పరిస్థితులు నెలకొన్నాయి. ప్రైవేట్ పాఠశాలల్లో అనుమతుల విషయమై విద్యాశాఖ అధికారులు నామమాత్రపు తనిఖీలు చేస్తు మమా అనిపిస్తు చేతులు దులుపుకుంటుండడంతో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని విద్యార్థులు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలలపై నిఘా పెట్టి ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లయితే అక్రమాలకు పాల్పడే ప్రైవేట్ పాఠశాలలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకునే అవకాశాలు ఉంటాయని, తద్వారా అక్రమాలకు పాల్పడే పాఠశాలల ఆట కట్టించవచ్చని చర్చలు నడుస్తున్నాయి. అసలు ఈగల్ టీం అధికారులు ప్రైవేట్ పాఠశాలపై దాడి నిర్వహించి కోట్ల రూపాయల డ్రగ్స్, లక్షల రూపాయల నగదు, మత్తు పదార్థాల తయారీ పరికరాలు స్వాధీనం చేసుకునేంత వరకు ఈ పాఠశాలను నిందితులు ఏ విధంగా ఉపయోగించుకున్నారో అ- ర్థం అవుతుంది. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు కళ్ళు తెరిచి ప్రైవేట్ పాఠశాలలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న కొన్ని ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

# కేటీఆర్ కు మహా ప్రసాదం అందజేసిన జక్కిడి రఘువీరారెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి)** బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు జక్కిడి రఘువీరారెడ్డి సోమవారం ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డితో కలసి తెలంగాణ భవన్లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా నిర్వహిస్తున్న ముఖ్య సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని ఆయనకు మహా ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని జక్కిడి రఘువీరారెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## ఇంజనీర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించిన పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 15(ప్రజాజ్యోతి):** ఇంజనీర్ల దినోత్సవం సందర్భంగా మసాబ్ట్యాంక్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖర్ ని జిపిటి 1988 సివిల్ బ్యాచ్ అల్యూమ్నీ విద్యార్థులు సన్మానించి గౌరవించారు. కార్యక్రమంలో తెలంగాణ గజటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎం.బి. కృష్ణయ్య యాదవ్, శ్రవణ్ కుమార్, పలు విభాగాల ఇంజనీర్లు, మాజీ విద్యార్థులు పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ.. ఇంజనీరింగ్ రంగం ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు కృషి, క్రమశిక్షణ, నూతన ఆవిష్కరణలతో సమాజానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. శ్రీనివాసులు కంప్యూటర్ హెడ్. ఎన్ శ్రీనివాసరావు ఎలక్ట్రికల్ హెడ్. హరికృష్ణ ఆటోమొబైల్ హెడ్. కుమారస్వామి ఎలక్ట్రికల్. పూర్వ విద్యార్థి ఏ రాజశేఖర్ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, మాజీ విద్యార్థులు ఈ వేడుకలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ప్రజలు పిర్యాదులు ఇచ్చి అలసిపోవాలి కానీ అధికారులు సమస్యలను పరిష్కరించరు

- మున్సిపల్ అధికారుల ఘోరమైనా నిర్లక్ష్యం.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)** గత నెల రోజులుగా కురిసిన వర్షాల వల్ల రోడ్లు దెబ్బతిని గుంతలు ఏర్పడ్డయని గత వారం ప్రజ వానిలో పిర్యాదు చేస్తే నేటికీ వారం రోజులు అయిపోయినప్పటికి ఇంత వరకు కనీసం ఒక గుం తను కూడా పుడ్చకపో వడం అధికారుల నిర్లక్ష్యం కండ్లకు కనిపిస్తుందని, అసలు డిప్యూటీ కమీ షనర్ అటు ప్రజా సమస్యలు పట్టించుకో కుం డా, అక్రమ నిర్మాణాలను అడ్డుకోకుండా ఏమి ప నిచేస్తున్నారో తెలియట్లేదని, డిప్యూటీ కమీషనర్ ప్రజావానిలో ఒక్కరే కనిపిస్తారు కానీ ఇతర అధికారులు తమకు లెక్కేలేదని ఉన్నట్లు కని పిస్తున్నదని, ఇప్పటికైన డిప్యూటీ కమీషనర్ సమస్యలు పరిష్కరించకపోతే బుధవారం నాడు వచ్చి కొబ్బరికాయలు కొట్టి నిరసన చేస్తామని హెచ్చరించారు.

# సెప్టెంబర్ 17న భూ పోరాట కేంద్రంలో భారీ బహిరంగ సభకు తరలిరండి

**(అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 15 ప్రజాజ్యోతి)** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అసువులు బాసిన అమరుల ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ముత్యాల యాదిరెడ్డి పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 11 నుండి 17 వరకు జరుగుతున్న సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా కుంట్లూర్, రాజీవ్ గృహకల్ప శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కుంట్లూర్ సిపిఐ జెండాను ఆందోజు రవీంద్ర చారి ఎగరవేయగా, రాజీవ్ గృహకల్ప లో ముత్యాల యాదిరెడ్డి పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, నిజాం నిరంకుశ పాలనలో మహిళలను బట్టలిప్పి బతుకమ్మలు ఆడించడం, దొరల అహంకారం వంటి అన్యాయాలనే రైతాంగ సాయుధ పోరాటం ఎదుర్కొందని తెలిపారు. ఈ పోరాటం మతాల మధ్య పంచాయతీ కాకుండా ఆత్మగౌరవం కోసం, తెలంగాణ అస్తిత్వం కోసం జరిగినదని స్పష్టంచేశారు. రైతాంగ సాయుధ పోరాటం చరిత్రలో చెరగని పోరాటం. ఆ అమరుల త్యాగగాథలను యువతరం తెలుసుకోవాలి. వారి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అని వారు పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17న రావి నారాయణరెడ్డి



ఫెజ్-3 భూ పోరాట కేంద్రంలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర హరి సింగ్ నాయక్, మెట్టు మండల్ సహాయ కార్యదర్శి కేతరాజు నరసింహ, కుంట్లూరు శాఖ కార్యదర్శి బిచ్చు నాయక్, రాజీవ్ గృకల్ప శాఖ కార్యదర్శి డోల రాములు, వినోద్ నాయక్, అశోక్, యాదయ్య రామ్ రెడ్డి, కొండల్ రెడ్డి, పద్మ, లింగస్వామి, సైదుల్, కవిత, తదితరులు పాల్గొన్నారు.

# నడిగడ్డ తాండ వాసులను ఇబ్బందులకు గురి చెయ్యొద్దు

## - ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):** నడిగడ్డ తండా వాసులను సిఆర్పిఎఫ్, కస్టోడియన్ అధికారులు ఇబ్బందులకు గురి చేయవద్దని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుల జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. సోమవారం శేరిలింగంపల్లి నడిగడ్డ తాండాలో జిల్లా ఎస్టీ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి జాటోత్ హుస్సేన్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముందు ప్రజలను కాపాడుకోవాలని, ఆ తర్వాతే ఆస్తులను కాపాడాలని, అంతేగానీ ఆస్తుల కోసం పేద ప్రజల ఇళ్లలోకి వెళ్లి భయభ్రాంతులకు గురి చేయడం సరైనది కాదన్నారు. జాతీయ ఎస్టీ కమిషన్ పూర్తిగా రాజ్యాంగ బద్ధమైన సంస్థ అని, గిరిజనుల హక్కుల పరిరక్షణతో పాటు సమస్యలు పరిష్కారానికి ముందుంటుందని వివరించారు. నడిగడ్డ తండా లోపలికి ఎట్టి పరిస్థితుల్లోను సిఆర్పిఎఫ్, కస్టోడియన్ అధికారులు, సిబ్బంది వెళ్ళొద్దని, వీలైతే నివాసాలు ఉండే ప్రాంతం వరకు హద్దులు గుర్తించి ఫెన్సింగ్ వేసి మిగిలిన స్థలాన్ని రక్షించాలని ఆయన సూచించారు. ఇందుకు సంబంధించి వారంలోగా తనకు పూర్తి నివేదిక సమర్పించాలని హుస్సేన్ నాయక్ సంబందిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి మాట్లాడుతూ ఈ వేదిక సమస్యల పరిష్కారానికి తొలిమెట్టు గా మారుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ అధికారులకు సహకరిస్తూ నడిగడ్డ తాండా వాసులకు కావాల్సిన సదుపాయాలన్నీ కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కస్టోడియన్ అధికారి కమలేశ్, సీఆర్పీఎఫ్ అధికారి అమిత్ మిశ్రా, మాజీ ఎంపీ రవీందర్ నాయక్, జిల్లా ఎస్టీ వెల్ఫేర్ అధికారి కే. ఈ. రామేశ్వరి, రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.



# నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో దళితుల కోసం అంబేద్కర్ భవన్ ఏర్పాటు చేయాలని డిమాండ్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 15(ప్రజా జ్యోతి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో దళితులకు, పేద, మధ్యతరగతి ప్రజలకు అవసరం నిమిత్తం అంబేద్కర్ భవన్ కావాలని దళిత హక్కుల పోరాట సమితి, భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా ప్రజావానిలో అడిషనల్ కలెక్టర్కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్పీఎస్ ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కె. ఏసు రత్నం మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో దాదాపు 1,50,000 (లక్ష యాభై వెయ్యిల ) మంది ఎస్సీ ఉప కులాల ప్రజలు నివసిస్తూ వున్నారు. అని అన్నారు రాష్టంలో ఉన్నటువంటి ఎస్సీ కులాలవారికి 1975లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సైలకు ఇచ్చినటువంటి ప్రభుత్వ భూములలో ఉన్నటువంటి వారికీ భూ భారతిలో పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని వారు డిమైండు చేశారు. ఇందిరమ్మ ఇల్లు కూడా దళితులందరికి ఇవ్వాలని కోరున్నారు. బాచుపల్లి మండల పరిధిలో అనేక చోట్ల ప్రభుత్వ భూమి అన్యాక్రంతా అవుతుంది. కనుక ఎస్సీ సామజిక వర్గ పేద, మధ్యతరగతి ప్రజల కోసం అంబేద్కర్ భవన్ ఏర్పాటు చేయాలనీ వారు డిమైండు చేశారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు బక్క మల్లేష్, సీపీఐ మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్, ఆశి. యాదయ్య, పొన్నికంటి దాస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్ వినతి పత్రం అందజేసిన మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి.

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 15(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారంలో గల వివిధ సమస్యలపై డిప్యూటీ కమిషనర్ వినతిపత్రం సమర్పించి ఈ సమస్యలను త్వరగా చేసి ప్రజల యొక్క సమస్యలను తీర్చాలని తెలియజేయడం జరిగినది సానుకూలంగా స్పందించిన కమిషనర్ త్వరలో సమస్యలను తీరుస్తామని చెప్పి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**- 27ఏళ్ల తరువాత కలుసుకున్న 1997-98 బ్యాచ్ మిత్రులు**
**- అలనాటి తీపి గుర్తులు నెమరేసుకొన్న స్నేహితులు**



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 15(ప్రజా జ్యోతి)** హాయ్ రవి, హాయ్ ఉమా, హాయ్ మామ, లక్ష్మి ఎలా ఉన్నావ్, శ్రీదేవి బాగున్నావా, ఏరా బాబాయ్ ఎట్లున్నావ్, హాలో పావని, ఎలా ఉన్నారు ఫ్రెండ్ అంటూ ఆప్యాయంగా పలకరించుకున్న మధుర క్షణం కూకట్ పల్లి పరిధిలోని పి ఎన్ ఎం హైస్కూల్ లో ఆదివారం చోటు చేసుకుంది. 1997-98 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం హొటల్ వైష్ణవి గ్రాండ్ లో ఘనంగా నిర్వహించుకున్నారు. 27 ఏళ్ల తరువాత విద్యార్థులు అందరూ ఒకే వేదిక పై కలుసుకోవడం తో ఒకరిని ఒకరు ఆత్మీయంగా పలకరించుకుని అలనాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ముందుగా తాము చదివిన పాఠశాల కు వెళ్లి వారి చివరగా కూర్చున్న క్లాస్ రూమ్ లో బెంచీలపై కూర్చొని ఒక్కసారి గా చిన్నతనం లోకి వెళ్లి తమ మధురానుభూతులను నెమరు వేసుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి తినిపించుకున్నారు. చిన్నతనం లో చేసిన అల్లరి, చిలిపి పనులు గుర్తు చేసుకొని భావొద్వేగానికి గురయ్యారు. ఒకరి తరవాత ఒకరు ప్రస్తుతం ఉన్న పరిస్థితుల గురించి వివరించుకొని ఆట పాటలతో సాంస్కృతిక కార్యక్రమాలతో చిన్నపిల్లల్లా సరదాగా కాసేపు గడిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మనం ఎంత ఎదిగినా ఆనాటి రోజులు, ఆ జ్ఞాపకాలు మన నుండి దూరం కావని, ఇలాగే అప్పుడప్పుడు కలుసుకొని మంచి చెడులు పంచుకోవాలని, మనం చదివిన పాఠశాల, కళాశాలల అభివృద్ధిలో కొంత భాగస్వామ్యులు కావాలన్నారు.

# మహిళలపై వేధింపులను నివారించడానికి కృషి

**- జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ అర్చన మంజుదార్**





**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):** మహిళలపై జరిగే హింసాత్మక చర్యలను, వేధింపులను నివారించడానికి తమ వంతు సహకారం అందించాలని, మహిళలకు అండగా నిలవాలని సంబంధిత అధికారులను జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ అర్చన మంజుదార్ ఆదేశించారు. సోమవారం సైబరాబాద్ పోలీసు కమిషనర్ కార్యాలయంలో జాతీయ మహిళా కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా జన్ సున్వాయ్ కార్యక్రమానికి గౌరవ అతిథిగా జాతీయ మహిళా కమిషన్ సభ్యులు డా. అ-ర్చన మంజుదార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జన సునవాయి పేరుతో సైబరాబాద్ పోలీసు కమిషనర్ కార్యాలయ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన వినతుల స్వీకరణ కార్యక్రమంలో బాధిత మహిళలు అందించిన పలు ఫిర్యాదులను ఆమె పరిశీలించి, వివిధ రకాల సమస్యలతో సతమతమయ్యే బాధిత మహిళలకు అధికార యంత్రాంగం అండగా నిలవాలని, తగిన విధంగా తోడ్పాటు అందించాలని జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ అర్చనా మజుందార్ పేర్కొన్నారు. వారు అందించే వినతులు, పోలీసు కేసుల విషయంలో చొరవ చూపాలని, పరిపాలనాపరమైన ,న్యాయపరమైన సేవలను స్నేహపూర్వక వాతావరణంలో అందించాలని సూచించారు. క్లిష్టమైన పరిస్థితుల్లో భరణం వచ్చేలా, స్వయం ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు సూచించారు. ముందుగా బాధితుల సమస్యలను అర్చనా మజుందార్ విన్నారు. కేసు పూర్వాపరాలను,తాజాస్థితి, ఇప్పటి వరకు తీసుకున్న చర్యల గురించి సంబంధిత పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. సుదీర్ఘంగా పెండింగ్‌లో ఉన్న అంశాలపై అధికారులు మరింత చొరవ చూపాలని సూచించారు. రంగారెడ్డి, మేడ్చల్, హైదరాబాద్ జిల్లాలకు చెందిన మహిళలు 56 వినతులను ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మహిళలకు సంబంధించిన కేసులను పెండింగ్లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని జాతీయ మహిళా కమిషన్ సభ్యులు ఆదేశించారు. పోలీస్ కమిషనరేట్ల పరిధిలోని 56 పెండింగ్ కేసులను పరిష్కరించడం జరిగిందన్నారు. గృహహింస కేసులకు సంబంధించి పోలీసులు నిర్లక్ష్యం వహించద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ళ శారద,డిఎస్పిలు, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి శ్రీలత, సంబంధిత అధికారులు పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ లు పెంపుకు తహసీల్దార్ కార్యాలయం ముట్టడి

**సికింద్రాబాద్ సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)** వికలాంగులు వృద్ధులు ఒంటరి మహిళలు నేత గీత బీడీ కార్మికుల పెన్షన్ పెంచాలని డిమాండ్ చేస్తు ఎం ఆర్ పి ఎస్ నాయకులు సోమవారం తాహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ మేరకు ఎం ఆర్ పి ఎస్,వి హెచ్ పి ఎస్ నాయకులు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తాహసిల్దార్ బిక్షపతి కి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఎస్సి,ఎస్టి,బిసి,మైనార్టీ వికలాంగులు,వృద్దులు,ఒంటరి మహిళల పక్షాన వారి హక్కుల సాధనకు కృషిచేస్తున్న ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు తహసీల్దార్ కార్యాలయాల ముట్టడి పిలుపుమేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. వికలాంగులకు 6వేలు పెంచాలని,అదేవిదంగా వృద్దులు,వితం తువులు,ఒంటరి మహిళలు,నేత,గీత,బీడీ కార్మికులతో పాటు ఇతర పెన్షన్ దారుల పెన్షన్లు 4వేలు,పూర్తి కండరాల క్షీణత కలిగిన వారికి 15వేలు ఇవ్వాలని,అంతేకాకుండా నూతనంగా దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారికి నూతన పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేసారు. వారి హక్కులు సాధించేంతవరకు తాము వారికి అండగా ఉండి అలపెరుగని పోరాటాలు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్ పిఎస్ సిహెచ్ పిఎస్ ఎంఆర్పిఎస్ కంటోన్మెంట్ ఇంచార్జి ఇటిక శ్రీకిషన్ మాదిగ,విహెచ్పిఎస్ ఇంచార్జి శ్రీనివాస్,కంటోన్మెంట్ కో ఇంచార్జి మంద మధుకర్ మాదిగ,కంటోన్మెంట్ మహిళా ఇంచార్జి రేఖ మాదిగ,సీనియర్ నాయకులు విశ్వనాథ్,కంటోన్మెంట్ వైస్ ప్రెసిడెంట్ బ్యాగరి నరసింహ,చింటు,గుండమాల నరసింహ, స్నేహ,సాయిమాదిగ,మక్కల అశోక్,బాబెందర్,జున్ను రేణుకా, సంజు,సుధారాణి,సరిత,లక్ష్మి,గంగ,సంపత్,అనిల్,నరసింహ,శ్రీనివాస్,రమేష్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## సీ.ఎం.రిలీఫ్ ఫండ్ తో నిరుపేదలకు లబ్ది



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి)** ఎల్బీనగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ఆర్.టీ.సీ.సూపర్ వైజర్స్ కాలనీ నందు నివాసం ఉండే రవికిరణ్ కిడ్నీలకు సంబంధించిన పలు సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో వారి ఆర్థికస్థితులు బాగలేక కుటుంబసభ్యులు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి ని సంప్రదించారు. వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి అట్టి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది. దానికి గాను వారికి 1,75,000(ఒక లక్ష డేబై అయిదు వేల రూపాయలు) ఎల్.ఓ.సీ. చెక్కుమంజూరు కావడం జరిగింది. ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుందని అన్నారు. ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుందన్నారు. ఇట్టి కార్యక్రమంలో చైతన్యపురి డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు తోట మహేష్ యాదవ్,కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం మాజీ ధర్మకర్త ఛాతిరి మధు సాగర్ పాల్గొన్నారు.

## బొడ్రాయి పండుగ నేపథ్యంలో అయ్యప్ప స్వామి దేవాలయంలో సమావేశం



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)** హయత్ నగర్ గ్రామంలో అక్టోబర్ 9,10,11,12 తేదీల్లో నిర్వహించ తలపెట్టిన బొడ్రాయి పండుగ సందర్భంగా సోమవారం బొడ్రాయి కమిటీ సభ్యులు,స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, హయత్ నగర్ డివిజన్లో ఉన్నటువంటి వివిధ కాలనీల సంక్షేమ సంఘం సభ్యులతో కలిసి హయత్ నగర్ లోని అయ్యప్ప దేవాలయంలో సమావేశమయ్యారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే నెల జరగనున్న బొడ్రాయి పండుగలో రాజకీయ పార్టీలకతీతంగా కాలనీవాసులందరూ పాల్గొనాలని,హయత్ నగర్ వాసులందరం ఒకటిగా ఉండి బొడ్రాయి పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించుకుందామని వారు తెలిపారు. ఈ సమావేశంలో హయత్ నగర్ మాజీ కౌన్సిలర్ కళ్లెం రవీందర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి,నక్క దర్శన్ గౌడ్,చేన్నగోని రమేష్,నక్క ప్రభాకర్,బేనూరి సైలేష్,లింగం శ్రీనివాస్,ఎర్ర రవీందర్,తాడిచెట్టు సునీల్, ఎర్ర వెంకటేష్,గంగాని శ్రీనివాస్,గంగాని నగేష్,వస్పరి వెంకటేష్,వివిధ కుల సభ్యులు,వివిధ కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహొత్సవంలో మార్పు



**సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్15 (ప్రజాజ్యోతి)...** శ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుని యజ్ఞం నిర్వహణ తేదీలలో మార్పు చోటు చేసుకుందని యజ్ఞ కమిటీ సభ్యులు తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతు యజ్ఞం మహా వైభవంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. వర్షాల కారణంగా తేదీ మార్పు తప్ప మరే ఇతర సమస్యలు లేవని,భక్తులు ఎటువంటి అనుమానాలు లేకుండా కుటుంబ సమేతంగా హాజరై భగవానుని దీవెనలు పొందాలని వారు కోరారు. ఈనెల 28న ఉప్పల్ భగాయత్ లో యజ్ఞానికి పూర్తి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా విశ్వబ్రాహ్మణ కులపెద్దలు,రాజకీయ ప్రముఖులు,విశ్వకర్మ భక్తులు ఈ యజ్ఞ మహొత్సవాన్ని విజయవంతం చేయాలని యజ్ఞ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...



**సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి)** వీరమాచనేని పాడుగయ్య ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గత 20సంవత్సరాల క్రితం విద్యను అభ్యసించిన విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఆనాటి విద్యార్థులు సోమవారం వివిధ రంగాలలో స్థిరపడి ఉన్నత స్థాయిలో ఎదగడాన్ని చూసి గురువులు ఆనందంలో మైమరిచిపోయారు. తమ బోధన పొందిన విద్యార్థులు సమాజంలో విశిష్ట స్థానాల్లో స్థిరపడడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ వేడుకలలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆటలు ,పాటలతో పూర్వ విద్యార్థులు పాత జ్ఞాపకాలను తలచుకుంటు ఆహ్లాదంగా గడిపారు.

## బోయినపల్లిలో బాలుడు అదృశ్యం...



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి)** బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని సంచారపురి కాలనీకి చెందిన ఓ బాలుడు అదృశ్యమయ్యాడు. బోయినపల్లి ఎస్ఐ శివశంకర్ తెలిపిన వివరాల ప్రకారం షేక్ పేటకు చెందిన రామ ప్రగడ దుర్గ శర్వాణి తన స్వంత పనుల నిమిత్తం ఈనెల ఆంధ్రప్రదేశ్ లోని ఏలూరుకు వెళ్ళింది. ఆమె కుమా రుడిని తన అత్తమామల ఇంటికి పంపిం చింది. ఈనెల 9న అతను న్యూ బోయిన్ పల్లి కెరీర్ అకాడమీ సమీపంలోని సంచారపురి కాలనీ ఫేజ్1లోని అత్తమామల ఇంటికి వెళ్ళాడని,అక్కడి నుండి ప్రతీరోజు మెహదీపట్నంలోని రాయల్ జూనియర్ కళాశాలకు వెళ్లి వచ్చేవాడని తెలిపారు. ఈనెల14న రాత్రి 8గంటలకు అతను తాను అక్కడ ఉండకూడదని ఇంటి నుండి అమ్మవద్దకు వెళ్లిపోతానని చెప్పాడని,వారు క్యాబ్ బుక్ చేసి ఇంటికి పంపుతామని చెప్పారని,అనంతరం రాత్రి 8:24గంటలకు ఫిర్యాదుదారురాలి అత్తగారు ఫోన్ చేసి,తన కొడుకు ఇంటి నుండి వెళ్లిపోతున్నానని చెప్పి వెళ్లిపోయాడని చెప్పారు. వెంటనే ఫిర్యాదుదారురాలి మామ సమీపంలోని అన్ని ప్రదేశాలలో ఆ బాలుడి కోసం వెతికారు,కానీ అతని ఆచూకీ లభించలేదని,బాదితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## డాబర్ కు ప్రతిష్టాత్మకమైన అవార్డు అందజేసిన ఐడిఏ ఆగ్రా



**హైదరాబాద్, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి) :** నోటి సంరక్షణలో ఆవిష్కరణ, అవగాహనపై ఇటీవల జరిగిన సెమినార్ లో డాబర్ రెడ్ పేస్ట్ కు ఇండియన్ డెంటల్ అసోసియేషన్(ఐడిఎ)ఆగ్రా నుండి ప్రతిష్టాత్మకమైన 'డెంటిస్ట్స్ మోస్ట్ ట్రస్టెడ్ ఓరల్ కేర్ బ్రాండ్' అవార్డు లభించిందని డాబర్ ఇండియా లిమిటెడ్, ఓరల్ కేర్ మార్కెటింగ్ హెడ్ ప్రశాంత్ అగర్వాల్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ మొత్తం ఆరోగ్యం, శ్రేయస్సులో నోటి పరిశుభ్రతకు సమగ్ర విధానం కీలకమైన అంశం అన్నారు. ఈ గుర్తింపు వినియోగదారులకు అధిక నాణ్యత, విశ్వసనీయ ఓరల్ కేర్ ఉత్పత్తులను అందించడంలో డాబర్ బ్రాండ్ నిబద్ధతను చాటి చెప్పిందన్నారు.

# బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి పెద్దపీట - ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

### బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లో 7 వార్డులలో 8 కోట్ల 82 లక్షల నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాను ప్రారంభించిన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి పెద్దపీట వేశామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.
రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 8 కోట్ల 82 లక్షల తో కార్పోరేషన్ పరిధిలోని 1,7,8,10,14,18,21 వార్డులలోని పెబలిసిటి,చంద్రికా నగర్, సుబ్రహ్మణ్యం కాలనీ, శివ సాయి నగర్, తిరుమల హిల్స్,కేకే కాలనీ,నర్సిరెడ్డి కాలనీ,వైష్ణవి ఒయాసిస్, సిరిమల్లె కాలనీ, శ్రీనివాసం,అరుణోదయ కాలనీ,సాయిబాబా నగర్ కాలనీ లలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లు పార్కు అభివృద్ధి, వివిధ అభివృద్ధి పనులకు సోమవారం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్రతో కలిసి ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళుతున్నాను అన్నారు మున్సిపాలిటీల అభివృద్ధికి పెద్దపీట వేయడం జరిగిందన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని, సీసీ రోడ్లు అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రజలకు ఎంత సేవ చేసిన తక్కువే అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మరిన్ని నిధులు తీసుకువచ్చి ఇంక నియోజకవర్గంలో మిగిలి ఉన్న అభివృద్ధి పనులను అన్నింటిని అంచలంచలుగా పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి,సురేష్ గౌడ్,పాపయ్య యాదవ్,సాగర్ గౌడ్, హరీష్ గౌడ్,హరికృష్ణ,నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ ప్రభుత్వం లోనే రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధి



**-ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఏ పార్టీలో ఉన్నారో ప్రజలకు బహిరంగంగా చెప్పాలి**
**- మూసి రివర్ బెడ్లో అక్రమ నిర్మాణాల జరుగుతుంటే హైడ్రాకు కనిపించదా**
**- పేదల ఇల్లు కూల్చడం, కార్పొరేట్ సంస్థలకు హైడ్రా రెడ్ కార్పెట్**
**- బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి పట్లోళ్ల కార్తిక్ రెడ్డి**

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)** బిఆర్ఎస్ ప్రభుత్వం లోనే రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధి చెందిందని బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి పట్టణంలో కార్తీక్ రెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పార్టీ మారడం, మూసి రివర్ బెడ్లో అక్రమ నిర్మాణాలపై సోమవారం నార్సింగి మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి సోమవారం రంగారెడ్డి జిల్లా నార్సింగి మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం కార్తీక్ రెడ్డి మాట్లాడారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ టిఆర్ఎస్ పార్టీలో గెలిచి ప్రజల నమ్మకాన్ని వమ్ముచేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. టిఆర్ఎస్ పార్టీ పార్టీ అనర్ధ పిటిషన్ పై కోర్టులో కేసు వేయడంతో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాత్రం టిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని చెప్పడం హాస్యాస్పదమన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఏ పార్టీలో ఉన్నారో ప్రజలకు బహిరంగంగా చెప్పాలన్నారు. పార్టీ మారడం ఆయన సొంత ప్రయోజనాల కొరకే మారాడు తప్ప నియోజకవర్గ అభివృద్ధి కొరకు కాదన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంత అభివృద్ధి చెందిందంటే కేవలం టిఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలోనే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి దాదాపు రెండేళ్లు గడుస్తున్న నియోజకవర్గంలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడిలా ఉందన్నారు. ప్రభుత్వం నుంచి నిధులు రాకపోగా మున్సిపాలిటీల నుంచి వందల కోట్ల నిధులు ప్రభుత్వం తీసుకోవడం జరిగిందన్నారు. చెరువులు, కుంటలు, కాపాడడానికి అంటూ హైడ్రా కంపెనీ వేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం నిరుపేదల ఇండ్లను



మాత్రమే కూల్చారన్నారు. మూసి సుందరీకరణ పేరుతో ఎంతోమంది పేద ప్రజల ఇండ్లకు మార్కులు వేసి భయభ్రాంతుల గురిచేసి పేదల ఇండ్లనే కూల్చడం జరిగిందన్నారు. తాజాగా నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్డు పక్కనే మూసి రివర్ బెడ్ పై పెద్ద ఎత్తున మూసిలో మట్టిని నింపి నిర్మాణాలు జరుగుతుంటే అది హైడ్రాకు కనిపించడం లేదా అన్నారు. హైడ్రా రివర్ బెడ్ లో నిర్మాణాలు చేస్తుంటే వాటికి ప్రభుత్వం ఎలా అనుమతిస్తుందన్నారు. అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గచ్చిబౌలి నుండి శంషాబాద్ విమానాశ్రయం వరకు మెట్రో రైలు మంజూరు చేసి శంకుస్థాపన చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మెట్రో క్యాన్సల్ చేసిందన్నారు. ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గుణపాఠం తప్పదు అన్నారు. మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వం రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిజాముద్దీన్, వర్ధ చారి, మల్లేష్, చిరంజీవి, ఉదయ్, గణేష్ ముదిరాజ్, విష్ణు, మహేష్, ఆనంద్, లక్ష్మయ్య, మహేష్, నరసింహ, ప్రియదర్శిని, జయమ్మ, గణేష్రెడ్డి, మహిపాల్, ప్రసాద్, దాస్, రాకేష్, విష్ణువర్ధన్, శ్రీకాంత్ రెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ముచ్చింతల్ నుండి పాలమాకుల వెళ్లే రోడ్డును పునర్నిర్మించాలి

**- ముచ్చింతల్ గ్రామ ప్రజలు**

**రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి వినతి పత్రం అందించిన ముచ్చింతల్ గ్రామ ప్రజలు**



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ముచ్చింతల్ గ్రామం నుండి ఇనాంశరీ మీదుగా పాలమాకుల వెళ్లే పురాతన రోడ్డు భారీ వర్షాలకు పూర్తిగా దెబ్బతిని, చెట్లు పెరిగిపోయాయని ఆ రోడ్డును పునర్ నిర్మించాలని కోరుతూ సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందించిన ముచ్చింతల్ గ్రామ ప్రజలు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముచింతల్ నుండి పాలమాకుల వెళ్లేందుకు గత ఎన్నో సంవత్సరాలుగా ఉందని ఇప్పుడు అది నిరుపయోగంగా మారడంతో భారీ వర్షాలకు పూర్తిగా గుంతలు పడి, చెట్లు పేరుకుపోయి రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారింది అన్నారు. అందువలన గ్రామంలోని రైతులు పాలమాకుల ప్రతి శుక్రవారం నిర్వహించే సంతకు వెళ్లి కూరగాయలు అమ్ముకోవడానికి వీలు లేకుండా పోయిందన్నారు. అదేవిధంగా యువకులు గ్రామ ప్రజలు గ్రామంలోకి రావడానికి పాలమాకుల నుండి బైపాస్ రోడ్ లో రావాలంటే రాంగ్ రూట్ లో రావాల్సి వస్తుందని, రాంగ్ రూట్లో రావడం వల్ల ఎంతోమందికి రోడ్డు ప్రమాదాలు జరిగి మరణించిన ఘటనలు కూడా ఉన్నాయన్నారు. కావున ఇలాంటి ఘటనలు పునారవృతం కాకుండా ఉండేలా ముచింతల్ నుండి ఇనాంశరీ మీదుగా పాలమాకుల వెళ్లే పురాతన రోడ్డును పునర్నిర్మానం చేపట్టి గ్రామ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కత్తుల జనార్ధన్, గ్రామస్తులు కత్తుల భాస్కర్, కత్తుల సత్తిపండు, కత్తుల యాదయ్య, కత్తుల సామిల్, కత్తుల నరసింహ, కత్తుల యాదగిరి, కత్తుల నవీన్, కొడిచర్ల యాదగిరి, జొన్నాడ ప్రశాంత్, జొన్నాడ కుమార్, కత్తుల ప్రవీణ్, కత్తుల వినోద్,ఎండి మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం మోడల్ స్కూల్లో ఎలాంటి నిధుల గోల్ మాల్ జరగలేదు

**- మహేశ్వరం స్కావెంజర్ల స్కాం అవాస్తవం**
**- స్కావెంజర్ల స్కాం జరిగిందని పత్రికల్లో వార్తలను ఖండించిన**
**- మహేశ్వరం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఇ గోపి**
**- ప్రతి రూపాయి స్కావెంజర్ల కు మాత్రమే ఖర్చు చేయడం జరిగింది**
**- స్కావెంజర్లకు వేతనం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ తీర్మానం ప్రకారం ఇవ్వడం జరిగింది**




**మహేశ్వరం, సెప్టెంబర్ 15,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం మోడల్ స్కూల్లో ఎలాంటి నిధుల గోల్ మాల్ జరగలేదని మహేశ్వరం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఇ గోపి అన్నారు. ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి రూపాయి స్కావెంజర్ల కు మాత్రమే ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. స్కావెంజర్లకు వేతనం ప్రత్యేకంగా ఎంతైనా ఇవ్వాలని ఏమీ ఉండదని ఎక్కువమందిని పెట్టుకుంటే వారికి అవసరానికి బట్టి ఇవ్వడం జరుగుతుందని పదివేలు ఇవ్వాలని జీవోలో ఎక్కడా లేదని స్కూల్లో అవసరాన్ని బట్టి వ్యక్తులను నియమించి పని చేయించుకోవాలని మాత్రమే ఉందని తెలిపారు. టాయిలెట్ల శుభ్రత, పాఠశాల ప్రాంగణాల శుభ్రత పాఠశాలల్లో మొక్కలకు నీరు పోయడం వంటి వాటిని నిర్ధారించడానికి మంజూరును ఉపయోగించుకోవాలి, తద్వారా విద్యార్థులకు పరిశుభ్రమైన మరియు ఆరోగ్యకరమైన వాతావరణం లభిస్తుంది. ఈ పని పాఠశాలలో పూర్తి సమయం లేదా పార్ట్‌టైమ్ కార్మికులను నియమించుకోవడాన్ని ఊహించదు. పాఠశాల అవసరాన్ని బట్టి టాయిలెట్లను తరచుగా శుభ్రపరచడం, పాఠశాల ప్రాంగణాన్ని ప్రతిరోజు శుభ్రపరచడం వంటి పనులను చేపట్టాలి. శుభ్రపరచడం, ఊడ్చడం మొదలైన వాటికి వేతనాలు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం నుండి ప్రతినెల 20వేల రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందని 20వేల రూపాయలలో పాఠశాల అవసరాన్ని బట్టి ఎంతమంది అనేది అమ్మ పాఠశాల కమిటీ, మహిళా సంఘం, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తీర్మానం చేసి వారికి వేతనాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇద్దరు ఉంటే 20 వేల రూపాయలు ఎక్కువ మందిని పెట్టుకుంటే తక్కువ జీతం ఇవ్వడం జరుగుతుందని దాని బట్టి ఇప్పటివరకు అలా ఇవ్వడం జరిగిందని ఇందులో ఎలాంటి స్కామ్ జరగలేదని ఆయన తెలిపారు. ఎవరో కావాలనే మోడల్ స్కూల్ పై కుట్ర చేశారని అన్నారు. మహేశ్వరం మోడల్ స్కూల్ పాఠశాలలో ప్రశాంతమైన వాతావరణం కోసం విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిత్యం బాత్రూంలో గార్డెన్ చెట్లకు నీరు పోయడం ఇలాంటి పనులు చేయవలసి ఉంటుంది కనుక దానిని బట్టి వారికి వేతనం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇక్కడ ఎవరి ఇష్ట నిర్ణయాలు జరగవని అమ్మ పాఠశాల కమిటీ, మహిళా సంఘం, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు కమిటీ నిర్ణయం మేరకు అందరి ఆమోదంతో స్కావెంజర్లకు జీతాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇక్కడ ఎలాంటి ఒక్క రూపాయి కూడా స్కాం జరగలేదని అంత పారదర్శకంగా ఉందని ప్రతి రూపాయికి లెక్క ఉందని తెలిపారు. గతంలో 10 వేల రూపాయలకు బదులు 7వేల రూపాయలు ఇచ్చారని వచ్చిన పత్రిక ఆరోపణలు ఖండిస్తూ వారికి తిరిగి 3000 రూపాయలు ఇచ్చి న్యాయం చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు వారందరికీ 3 వేల రూపాయలు ఇచ్చి తీర్మానం చేయడం జరిగిందని తెలిపారు. పత్రికల్లో కథనాలు రాసే ముందు పూర్తి సమాచారం తెలుసుకుంటే బాగుంటుందని ఆయన అన్నారు. ప్రతి ఆధారాలతో సహా సమాచారం ఇవ్వడం జరుగుతుందని ఎవరికి ఎలాంటి సందేహాలు ఉన్న వచ్చి తెలుసుకోవచ్చని ప్రిన్సిపాల్ గోపి తెలిపారు.

## మోడల్ స్కూల్ లో ఎలాంటి స్కాం జరగకుండా చూస్తాం

**తక్కువ వేతనం ఇచ్చిన వారికి పూర్తిగా చెల్లించాలని ఆదేశాలు ఇచ్చాం**
**మహేశ్వరం ఎంఈఓ కస్న నాయక్**



మహేశ్వరం మోడల్ స్కూల్ లో ఎలాంటి స్కాం జరగకుండా చూస్తాం అని మహేశ్వరం ఎంఈఓ కస్న నాయక్ అన్నారు. స్కావెంజర్ల కు తక్కువ వేతనం ఇచ్చిన వారికి పూర్తిగా చెల్లించాలని ఆదేశాలు ఇచ్చాం అని తెలియదు వారికి పూర్తి వేతనం ఇచ్చి న్యాయం చేస్తామని ఎంఈఓ అన్నారు. ఇక మీదట ఇలాంటి పొరపాటు మరోసారి జరగకుండా చూస్తామని ఎంఓ తెలిపారు. స్కావెంజర్లకు వచ్చే నిధులు వాటికి మాత్రమే ఖర్చు చేయాలని ఆయన అన్నారు.

# రోడ్ల నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలి

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ నరసింహ యాదవ్**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం బోయిన పల్లి డివిజన్ లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సోమవారం ఆర్ ఆర్ నగర్ లో సి సి రోడ్డు పనులకు రూ. 48 లక్షలతో అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని చేపట్టిన సీసీ రోడ్ల అభివృద్ధి నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రములో కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, నరేందర్ గౌడ్, మక్కల నరసింగరావు, ఇర్ఫాన్, హరినాథ్, మీరాజ్, అధికారులు గోవర్ధన్, ఆశ, తదితరులు పాల్గొన్నారు అనంతరం భాగ్యశ్రీ గార్డెన్ లో ఫ్రీ

హెల్త్ క్యాంపు, రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు



# జింఖానా క్లబ్ ఎన్నికల్లో శివరామకృష్ణ ప్యానెల్ ఘనవిజయం

**బిల్డర్ కనుమూరి నారాయణరాజు ఘన విజయం**

**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):** ప్రతిష్టాత్మక జింఖానా క్లబ్ ఎన్నికల్లో శివరామకృష్ణ ప్యానెల్ ఘనవిజయం సాధించింది. క్లబ్ ఎన్నికల కోసం గత కొన్ని వారాలుగా సజావుగా జరిగిన ప్రచారం,అభ్యర్థుల మధ్య పోటీకి ముగింపు పలుకుతూ,సభ్యులు శివరామకృష్ణ ప్యానెల్‌కు మద్దతు ఇచ్చారు. ప్యానెల్‌లో పోటీ చేసిన అభ్యర్థులందరూ గెలుపొందడం విశేషం. ఈ ఎన్నికల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది డైరెక్టర్ పదవికి పోటీ చేసిన అయ్యప్ప సొసైటీకి చెందిన బిల్డర్ కనుమూరి నారాయణరాజు విజయం. ఆయన అత్యధిక రెండో మెజార్టీతో గెలిచి తన ప్రభావాన్ని మరోసారి చాటుకున్నారు. స్థానిక వ్యాపార, రియల్టీ వర్గాల్లో ఆయనకు ఉన్న మద్దతు, క్లబ్ కార్యకలాపాల్లో ఆయన చూపుతున్న చొరవ ఈ విజయానికి తోడ్పడినట్లు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. క్లబ్ అభివృద్ధి, సభ్యుల సౌకర్యాల పెంపు, సాంస్కృతిక కార్యక్రమాల ప్రోత్సాహం వంటి అంశాలను ముందుంచిన శివరామకృష్ణ ప్యానెల్‌కి ఎన్నికల్లో సభ్యులు పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ విజయంతో కొత్త బృందంపై క్లబ్ సభ్యులలో భారీ అంచనాలు నెలకొన్నాయి. కనుమూరి నారాయణరాజు గెలుపు సందర్భంగా ఆయన అనుచరులు, అభిమానులు, వ్యాపార వర్గాలు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. జింకానా క్లబ్ భవిష్యత్తు అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు

# సెక్యూరిటీ గార్డ్ కార్మికులకి రావలసిన వేత్తనం ఇప్పించిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి) :** మేడ్చల్ జిల్లా మౌలాలి ఇండస్ట్రీ ఏరియా పరిధిలోని "ఆదిత్య పెబ్సిల్ ప్రైవేట్ లిమిటెడ్ సెక్యూరిటీ సర్వీసెస్" కంపెనీ లో సెక్యూరిటీ గార్డ్స్ గా గత కొన్ని సంవత్సరాల నుంచి పని చేస్తున్నా, మత్తులా, మున్నిలాల్, కుమార్, అజయ్, కమల్, సెక్యూరిటీ కార్మికులు, కొన్ని అనివార్య కారణాలవల్ల డ్యూటీ మానేశారు. సెక్యూరిటీ గార్డ్స్ ఐదుగురు కార్మికులకు రావలసిన గత సంవత్సరం 2024, లో ఐదుగురికి కలిపి మొత్తం 1,20000/- "ఒక్క లక్ష ఇరవై వేలు" వేతనం ఇవ్వాల్సి ఉండగా ఆదిత్య పెబ్సిల్ ప్రైవేట్ లిమిటెడ్ సెక్యూరిటీ సర్వీస్ కాంటాక్ట్, భీమ్ సింగ్, యదవ్ వేతనం ఇవ్వకుండా సెక్యూరిటీ కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ పంపించేవాడు. సెక్యూరిటీ కార్మికులకి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి సెక్యూరిటీ మిత్రులు ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి కార్యాలయం వద్దకు వెళ్లి సెక్యూరిటీ గార్డ్స్ కి జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన "ఆదిత్య పెబ్సిల్ ప్రైవేట్ లిమిటెడ్" సెక్యూరిటీ మేనేజ్ మెంట్ దగ్గరికి వెళ్లి సెక్యూరిటీ ముత్తుల, మున్నిలాల్, కుమార్, అజయ్, కమల్, గత సంవత్సరం "ఒక్క లక్ష ఇరవై వేల" వేత్తనం రావాల్సి ఉండగా వెంటనే మాట్లాడి, సెక్యూరిటీ కార్మికులకు రావాల్సిన వేతనాన్ని ఇప్పించారు. సెక్యూరిటీ కార్మికులు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయులు

**హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు**



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హైదర్ నగర్ లో ఉన్న మండల పరిషత్ పాఠశాల లో ఉపాధ్యాయ దినోత్సవాలలో భాగంగా సోమవారం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు ముఖ్యయ అతిథిగా పాల్గొని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం కార్పొరేటర్ శ్రీనివాసరావు షీల్డ్ లు బహూకరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, అక్షర జ్ఞానాన్ని అందించి, అజ్ఞానపు చీకట్లను తొలగించి, బంగారు భవిష్యత్తుకు బాటలు చూపి, తరగతి గదుల్లో దేశ భవితను తీర్చిదిద్దే మార్గదర్శకులు ఉపాధ్యాయులని అన్నారు. మంచి చెడులను బోధించి, మానవత్వంగా ఉండాలని సూచించే గురువులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి వారి ఘనంగా సత్కరించి, సన్మాదించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహులు, ఉపాధ్యాయులు మధుసూదన్, సాబర్ ఆలీ, కుమార్, సువర్ణ, స్వప్న, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాజు నాయక్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి





**మహేశ్వరం, సెప్టెంబర్ 15,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం మండల తుక్కుగూడ మున్సిపల్ పరిధిలోని హర్షగూడ గ్రామానికి చెందిన వి. రాజు నాయక్ మరణ వార్త స్థానిక ఉప సర్పంచ్ రవి నాయక్ ద్వారా తెలుసుకున్న మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యులు పి. సబితా ఇంద్రారెడ్డి హుటాహుటిన హర్షగూడ గ్రామం చేరుకుని రాజు పార్థివ దేహం పై పూలమాల వేసి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసి దుక్కసంద్రంలో మునిగిన వారి కుటుంబ సభ్యులను పరమర్శిస్తూ రాజు లేని లోటు ఎవ్వరు తీర్చలేనిదని గుండె నిబ్బరంతో ఉండాలని ఎమ్మెల్యే అన్నారు. ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి కుటుంబాన్ని ఆర్థిక పరంగా సహాయం చేస్తానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ కౌన్సిలర్ బాధావత్ రవి నాయక్, హర్షగూడ గ్రామ 7వ వార్డ్ సభ్యులు జరుపుల రాజు నాయక్, తుక్కుగూడ మున్సిపాలిటీ యూత్ ప్రెసిడెంట్ సామల రాజు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓజోన్ పొరను రక్షించుకోవడం అందరి బాధ్యత

**-తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకృష్ణ రెడ్డి**

**-డా.కోమటిరెడ్డి గోపాల్ రెడ్డికి ఉత్తమ పర్యావరణవేత్త అవార్డు-25**



**హైదరాబాద్, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)** : ఓజోన్ పొరను రక్షించుకోవడం మనందరి బాధ్యత అని అదే లేకపోతే ఈ భూమిపై జీవం అన్నదే ఉండదని తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొ. వి. బాలకృష్ణరెడ్డి అన్నారు. సోమవారం అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం పురస్కరించుకొని మాసబ్ ట్యాంక్ లోని తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో గత 25 ఏళ్లుగా నిర్విరామంగా పర్యావరణ పరిరక్షణకై కృషి చేస్తున్న లయన్ డా. కోమటిరెడ్డి గోపాల్ రెడ్డికి ఉత్తమ పర్యావరణ వేత్త అవార్డు-25ను తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఓయూ జియోగ్రఫీ విభాగం అసిస్టెంట్ ప్రొ. డా. మొహమ్మద్ ఆక్తేర్ అలీతో కలసి ప్రొఫెసర్ బాలకృష్ణరెడ్డి ఘనంగా సన్మానించి ప్రధానం చేశారు. అదేవిధంగా అమెరికా పర్యటనలో ఉన్న తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డా. రాజ్ నారాయణ ముదిరాజ్ 24 న్యూయార్ చెందిన క్లైమేట్ గ్రూప్ సంస్థ నుండి గ్లోబల్ గ్రీన్ మెంబర్ అవార్డు 2025 ఎంపిక చేసినందుకు గోపాల్ రెడ్డిని అభినందించారు. ఓయూ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ శాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రవితేజ, లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్ డైరెక్టర్ కోమటిరెడ్డి అభిషేక్ రెడ్డి, కో-ఆర్డినేటర్లు జి. వేణుగోపాల్, బిచ్చుకారి సూర్య, ఘన్ శామ్ గోపాల్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా చెన్నై సిల్క్స్ తొమ్మిదవ వార్షికోత్సవ వేడుకలు

### బై వన్ గెట్ వన్ ఆఫర్, 50% ప్రత్యేక డిస్కౌంట్ ఇస్తున్నాము
### దసరా, దీపావళి ఫెస్టివల్ కలెక్షన్స్ అందుబాటులో ఉన్నాయి
### స్టోర్ మేనేజర్ నాగేందర్



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి) :** చెన్నై సిల్క్స్, శ్రీ కుమారన్ గోల్డ్ అండ్ డైమాండ్స్ తొమ్మిదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేకమైన ఆఫర్స్ ను అందజేస్తున్నట్లు స్టోర్ మేనేజర్ నాగేందర్ వెల్లడించారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి వై జంక్షన్ లోని ది చెన్నై సిల్క్స్ షో రూమ్ లో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. తొమ్మిదవ వార్షికోత్సవాన్ని, దసరా, దీపావళి పండుగ లను పురస్కరించుకొని తమ దగ్గర ఉన్న కలెక్షన్స్ లో సారీస్, లేడీస్ వేర్, చిల్డ్రన్స్, మెన్స్ వేర్తోపాటు వివిధ వాటిలో బై వన్ గెట్ వన్, కాంబో ఆఫర్స్, 50% ప్రత్యేక డిస్కౌంట్ లను వినియోగదారులకు అందజేస్తున్నట్లు వారు వెల్లడించారు. రాబోయే దసరా దీపావళిని వరకు ఫెస్టివల్ కలెక్షన్లు కూడా అందుబాటులోకి తెచ్చామని వినియోగదారులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ ఆఫర్లు కూకట్ పల్లి వై జంక్షన్ లోని ది చెన్నై సిల్క్స్ షోరూం తో పాటు మెహదీపట్నంలో ఉన్నటువంటి స్టోర్ లో కూడా అందుబాటులో ఉన్నాయని అన్నారు. వినియోగదారులందరూ స్టోర్ను సందర్శించి అద్భుతమైన కలెక్షన్లను కొనుగోలు చేయాల్సిందిగా వారు కోరారు.. ఈ కార్యక్రమంలో షాపింగ్ మాల్ పబ్లిక్ రిలేషన్ యోగానంద శర్మ ఏజీఎం రవికాంత్ తోపాటు తదితరులు పాల్గొన్నారు

# కూకట్ పల్లి లో సేవా పక్షం కార్యక్రమాల సన్నాహక సమావేశం



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి అసెంబ్లీ పరిధిలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో కన్వీనర్ శ్రీకర్ రావు అధ్యక్షతన ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా పక్షం కార్యక్రమాల సన్నహక సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు హాజరై మాట్లాడారు. మోదీ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వం-కు పక్షం రోజుల పాటు రాష్ట్ర పార్టీ ఇచ్చిన వివిధ సేవా కార్యక్రమాలను డివిజన్ వారిగా విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా అన్ని డివిజన్ కేంద్రాల్లో జాతీయ జెండాలు ఎగురవేయాలని, ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని 17 సెప్టెంబర్ నుండి 2 అక్టోబర్ వరకు 15 రోజుల పాటు బిజెపి ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో నిర్వహించనున్న "సేవాపక్షం"లో భాగంగావిజన్ వారిగా మొక్కలు నాటడం, స్వచ్ఛభారత్ చేపట్టడం, రక్తదానం, సెప్టెంబర్ 21న నెక్లెస్ రోడ్ లోని అంబేద్కర్ విగ్రహం నుండి నమో యువ రన్ 3కే మారథాన్ మాదకద్రవ్య రహిత దేశంగా మార్చాలన్న సంకల్పంతో రన్ ఏర్పాటు చేయడమైనది. అక్టోబర్ 2న గాంధీ జయంతి వేడుకలను కూడా జరపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రవి కుమార్, శంకర్ రెడ్డి, మహేందర్, అభిషేక్ గౌడ్, హరి ప్రసాద్, శివరంజన్, రమేష్, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# హౌసింగ్ బోర్డు కాలనీలో ప్రైమరీ స్కూల్ విద్యార్థుల సౌకర్యార్థం ఫ్లోరింగ్ నిర్మించిన నరిడికో వెస్ట్ జోన్ బిల్డర్ అసోసియేషన్



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం కేపీహెచ్బీ కాలనీ రోడ్ నెంబర్ -2 అప్పర్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మీనా కుమారి తమ పాఠశాల విద్యార్థులకు సౌకర్యార్థం పాఠశాల ప్రాంగణంలో ఫ్లోరింగ్ కొరకై కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ నరిడికో వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ చైర్మన్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ను కోరారు. వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ వారి ఆర్థిక సహాయంతో ఫ్లోరింగ్ నిర్మించి సోమవారం అసోసియేషన్ చైర్మన్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ బిల్డర్ అసోసియేషన్ వారు ప్రతి ఏటా చేసే సేవా కార్యక్రమంలో భాగంగా పాఠశాలకు ఫ్లోరింగ్ నిర్మించబడినదని, విద్యను బోధించే ఒక వాలంటరీ సంవత్సరం పాటు జీతభత్యం అసోసియేషన్ ద్వారా అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరిడికో వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బి .లక్ష్మీనారాయణ, జనరల్ సెక్రటరీ కె .వి .ప్రసాద్ రావు, ట్రెజరర్ కొర్రపాటి సుభాష్ బాబు మరియు సభ్యులు డి . కోటేశ్వరరావు, ఎం . పవన్ నాయుడు, కే . లక్ష్మీపతి రాజు, పేరలి ఏబు, కే .శ్రీనివాసరావు మట్ట రమేష్ , కట్ట వెంకట్రావు, అద్దంకి సురేష్, ఎన్ . దుర్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రక్షణ కవచంగా ఉన్న ఓజోన్ పొరను కాపాడుకోవాలి

**-హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ వామన్ రావు పిలుపు**

**-డా.కోమటిరెడ్డి గోపాల్ రెడ్డికి ఉత్తమ పర్యావరణవేత్త అవార్డు-25**

**హైదరాబాద్, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)** : జీవరాశికి రక్షణ కవచంగా ఉన్న ఓజోన్ పొరకు ఏర్పడిన రంధ్రం కారణంగా కలిగే నష్టాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించే బాధ్యత మనందరిపై ఉందని హైకోర్టు మాజీ న్యాయమూర్తి, ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ కోర్టు మాజీ చైర్మన్ జస్టిస్ వామన్ రావు అన్నారు. తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో సోమవారం అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం పురస్కరించుకొని ఆయన కార్యాలయంలో గత 25 ఏళ్లుగా నిర్విరామంగా పర్యావరణ పరిరక్షణకై కృషి చేస్తున్న లయన్ డా.కోమటిరెడ్డి గోపాల్ రెడ్డికి ఉత్తమ పర్యావరణ వేత్త అవార్డు-25ను ప్రముఖ విద్యావేత్త ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాల సంఘం రాష్ట్ర అధ్యక్షులు విద్యావేత్త సాదుల మధుసూదన్ తో కలసి జస్టిస్ వామన్ రావు ఘనంగా సన్మానించి ప్రధానం చేశారు. కాలుష్యాన్ని వెదజల్లుతున్న పరిశ్రమలపై ఉక్కు పాదం మోపాలని అమెరికా పర్యటనలో ఉన్న తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్ ఒక ప్రకటన ద్వారా సూచించారు. లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్ డైరెక్టర్ కోమటిరెడ్డి అభిషేక్ రెడ్డి, కో-ఆర్డినేటర్లు జి.వేణుగోపాల్, బిచ్చుకారి సూర్య, ఎం.ఘన్ శామ్ తదితరులు గోపాల్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.



# ఆరోగ్య తెలంగాణే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం

**- ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన**
**- మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి**



**మహేశ్వరం, సెప్టెంబర్ 15, (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహేశ్వరం నియోజకవర్గంలో వేలాది కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసినట్లు రాష్ట్ర కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. తుక్కుగూడ కేఎల్ఆర్ కార్యాలయంలో 50 మంది రోగులకు, వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పేద రోగుల శస్త్ర చికిత్సలు, వైద్యానికి అత్యధికంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10లక్షల కార్పొరేట్ వైద్యం అందిస్తూనే... అందని వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా కుటుంబాలకు సాంత్వన చేకూర్చుతున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్య, వైద్యం తోపాటు గూడు లేని ప్రతీ పేదోడికి ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యంతో కడుపునిండా అన్నం పెడుతున్నామని కేఎల్ఆర్ గుర్తు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పేదల సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు కిచ్చెన్నగారు. సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్రాభివృద్ధితోపాటు ఆరు గ్యారెంటీలు, మహిళల సంక్షేమం దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. త్వరలో ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను ఇందిరమ్మ కమిటీలు, గ్రామ అధ్యక్షులు, కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు ఇంటి వద్దకే వచ్చి రోగులకు అందజేస్తారని లక్ష్మారెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు, మహిళా ప్రతినిధులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, యువజన కాంగ్రెస్ నేతలు, రోగుల కుటుంబాలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



# మహేశ్వరం ఎమ్మార్వో కార్యాలయం ముట్టడి

**- పెన్షన్ పెంచాలని పెన్షన్ దారుల మహాధర్నా.**
**- పెన్షన్ పెంచేంతవరకు రేవంత్ రెడ్డి సర్కార్ ను వదలం**
**-- పెన్షన్ దారులను మోసం చేస్తున్న ముఖ్యమంత్రికి పరిపాలించే నైతిక అర్హత లేదు**
**-పెన్షన్లు పెంచకపోతే కాంగ్రెస్ రాజకీయ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది**
**-ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ**



**మహేశ్వరం, సెప్టెంబర్ 15, (ప్రజా జ్యోతి)** గత 22 నెలలుగా పెన్షన్ల పెంపు కోసం ఎదురు చూస్తున్న వికలాంగులు, వృద్దులు, వితంతువులు ఇతర పెన్షన్ దారులను మోసం చేస్తున్న ముఖ్యమంత్రికి పరిపాలించే నైతిక అర్హత లేదని, పెన్షన్ పెంచి కొత్త పెన్షన్లు మంజూరు చేసేంత వరకు రేవంత్ రెడ్డి సర్కార్ ను వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగళ్ల ఉపేందర్ మాదిగ, ఎంఎస్పి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రావుగళ్ళ బాబు మాదిగ అన్నారు. మహేశ్వరం మండల కేంద్రంలో మందకృష్ణ మాదిగ గారి పిలుపు మేరకు పెన్షన్లు పెంచాలి అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్వో కార్యాలయాన్ని పెన్షన్ దారులతో ముట్టడించడం జరిగింది. ఈ ముట్టడి ఆందోళన మహాధర్నాకు ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి బక్కని రవి మాదిగ అధ్యక్షత వహించగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగళ్ల ఉపేందర్ మాదిగ, ఎంఎస్పి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రావుగళ్ళ బాబు మాదిగలు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ 2023 ఎన్నికల సందర్భంగా రేవంత్ రెడ్డి గారు తాము అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే వికలాంగులకు రూ 6000/- వృద్దులు వితంతువులు ఒంటరి మహిళలతో పాటు ఇతర పెన్షన్ దారుల పెన్షన్ రూ 4000/- పెంచుతామని హామీ ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి, నమ్మి ఓట్లేసిన పెన్షన్ దారులను ముఖ్యమంత్రి పదవిలో కూర్చున్న తరువాత దారుణంగా మోసం చేశారని అన్నారు. ఏడు సంవత్సరాలుగా కొత్త పెన్షన్లు మంజూరు కాక, పెన్షన్ మీదనే ఆధారపడి జీవించే నిస్సహాయులైన పేదవర్గాల గోస నీకు కనబడడం లేదా అని ప్రశ్నించారు. భూస్వాములకు రైతు బంధు, రైతు రుణ మాఫీ చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం అత్యంత పేదలు, ఏ ఆధారం లేని వారైనా వికలాంగులు వృద్దులు వితంతువుల పెన్షన్ ఎందుకు పెంచడం లేదని మండిపడ్డారు. 22 నెలల నుంచి పెన్షన్ దారులను దగా చేస్తున్న ఒక్క మాట కూడా మాట్లాడని ప్రతిపక్షాలు, పార్టీలు ఈ రాష్ట్రంలో ఉన్నాయని వీరికి వాళ్ళ వర్గ ప్రయోజనాలు తప్ప పేదల బాధలు పట్టవని విమర్శించారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేని అసమర్థ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి గారు మిగిలిపోతున్నాడని అన్నారు. పెన్షన్ పెంచేంతవరకు పోరాటం ఆగదని ప్రభుత్వంతో ప్రత్యక్ష యుద్ధమే కొనసాగుతుందని అన్నారు. ఇప్పటికే మంద కృష్ణ మాదిగ పలుసార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా కూడా చలనం లేదని అందుకే ఇక ప్రత్యక్ష పోరాటంలోకి పెన్షన్ దారులు వచ్చారని అన్నారు. అందులో భాగంగా నేడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ఎమ్మార్వో కార్యాలయాల ముట్టడి చేశామని అలాగే ఈ నెల 20 న అన్ని గ్రామ పంచాయితీల వద్ద వందలాది మందితో మహాధర్నాలు చేస్తామని, తరువాత తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రహదారులను దిగ్బంధం చేస్తామని, అయినా ప్రభుత్వం స్పందించకపోతే లక్షలాది మందితో అక్టోబర్ రెండో వారంలో 30 లక్షల మందితో చలో హైదరాబాద్ పెన్షన్ దారుల మహాగర్జన సభ నిర్వహించి ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకుంటామని పోరాటాల ద్వారానే ప్రభుత్వ మెడలు వంచి పెన్షన్లు సాధించుకుంటామని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెన్షన్లు పెంచాలి. అలాగే నూతన పెన్షన్ మంజూరు చేయాలి లేని యెడల కాంగ్రెస్ ప్రభుత్వం తగిన రాజకీయ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ధర్నా అనంతరం పెన్షన్లకు సంబంధించి పను డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహశీల్దార్ నరేష్ గారికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ, ఎమ్మెస్పీ మండల అధ్యక్షులు ఎర్ర కృష్ణ మాదిగ, మండల సీనియర్ నాయకులు ఎర్ర నవీన్ మాదిగ, జంగయ్య మాదిగ, శ్రీకాంత్, బక్కని అశోక్ మాదిగ, రాజు మాదిగ, చంద్రయ్య, పెన్షన్ దారులు బక్కని లావణ్య, బచ్చు మల్లమ్మ, కొండని ఎల్లమ్మ, పెండ్యాల గణేష్, రావుగల్ల చంద్రయ్య, దప్పు వెంకటమ్మ, ఎర్ర యాదమ్మ, బుచ్చమ్మ వృద్ధులు వితంతువులు వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.



# నీటి వనరుల పరిరక్షణకు డీప్ టెక్:

## ఇంజినీర్స్ డే సందర్భంగా రామ్‌కీ ఇన్‌ఫ్రా ఎండీ వై.ఆర్.నాగరాజ కీలక సూచనలు

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):** 58వ ఇంజినీర్స్ డే సందర్భంగా, భారత్‌లోని అందరు ఇంజినీర్లకు నమస్కారాలు. ఈ దేశానికి పునాదులు వేసినవారు, ప్రస్తుతం కష్టపడుతున్నవారు, భవిష్యత్తుకు మార్గదర్శనం చేయబోయే వారందరికీ నా కృతజ్ఞతలు. ఇంజినీర్లు.. రహదారుల నుంచి స్మార్ట్ వాటర్ గ్రిడ్ల వరకు అన్నింటికీ వెన్నెముకగా నిలిచారు. మీ కృషి వల్లే మనం మౌలిక సదుపాయాలను మాత్రమే కాకుండా, పర్యావరణాన్ని కాపాడే, జీవితాలను మెరుగుపరిచే భవిష్యత్తును నిర్మిస్తున్నాం. బలమైన ఆర్థిక వ్యవస్థ, ఆరోగ్యకరమైన పర్యావరణం కోసం మీరు చేస్తున్న కృషికి ధన్యవాదాలు. ఈ సంవత్సరం థీమ్..డీప్ టెక్ %డ% ఇంజినీరింగ్ ఎక్సలెన్స్: డ్రైవింగ్ ఇండియాస్ టెకేడ్. దేశంలో ప్రతిరోజూ 72,368 మిలియన్ లీటర్ల మురుగునీరు(పట్టణాల్లో) ఉత్పత్తి అవుతోంది. కానీ దానిని శుద్ధి చేసే సామర్థ్యం కేవలం 31,841 ఎంఎల్ డి మాత్రమే. అందులో కూడా పనిచేసే సామర్థ్యం ఇంకా తక్కువగా ఉంది. సుమారు 28% మురుగునీరు మాత్రమే శుద్ధి అవుతోంది. మిగతా 72% శుద్ధి కాకుం డానే మన నీటి వనరులను కలుషితం చేస్తోంది. సహజంగా చాలా భారతీయ నగరాల్లో, తాగునీరు వినియోగదారులకు చేరకముందే 40–50% నష్టపోతుంది. ఇది పైపుల లీకులు, దొంగతనం, మీటర్లలో లోపాలు, బిల్లు వేయని కనెక్షన్ల వల్ల జుగుతుంది. ఇలా ఆదాయం రాకుండా పోయే నీరు కేవలం డబ్బు నష్టం మాత్రమే కాదు, నీటి భద్రతకు, ప్రజారోగ్యానికి, భవిష్యత్తులో నీటి లభ్యతకు కూడా పెనుముప్పు వాటిల్లతోంది. ఇంజినీర్స్ డే సందర్భంగా, నేను ఇంజినీర్లు, పరిశ్రమలు, ప్రభుత్వ నిర్ణేతలను ఒక ముఖ్య మైన విషయానికి పిలుస్తున్నాను. మనం అందరం కలిసి నీటి సమస్యలకు పరిష్కారం చూపాలి. మనం తయారు చేసే ప్రతి లీటర్ మురుగునీటిని శుద్ధి చేసి మళ్లీ వాడాలి. ప్రతి నీటి వ్యవస్థలో వృథా తగ్గించి, సామర్థ్యం పెంచాలి. అలాగే, ప్రతి పరిశ్రమలో పర్యావరణానికి మేలు చేసే పద్ధతులను పాటించాలి. ఇలా మనం అందరం కలిసికట్టుగా పనిచేస్తేనే, దేశం నిజంగా అభివృద్ధి చెంది, సుస్థిరంగా మారుతుంది.

# ఆపదలోను కలిసి ఉంటేనే స్నేహానికి సార్ధకత

**ఆపదలోనున్న మిత్రునికి అండగా నిలిచిన మిత్రులు**
**స్నేహితుల ఔదార్యం రూ.1,75,000ల ఆపన్నహస్తం**
**మిత్రులు ఎవరు ఆపదలోనున్న అండగా ఉంటాం**



**యాచారం, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):** ఆపదలోనున్న తమ స్నేహితునికి తోటి స్నేహితులంతా తమ ఆపన్న హస్తాన్ని అందించి అండగా నిలిచారు. స్నేహమంటే బాగున్నప్పుడే కలిసి మెలిసి ఉండడం కాదని ఆపదలో ను సైతం కలిసి ఉంటేనే స్నేహానికి సార్ధకత అని తోటి మిత్రునికి మిత్రులంతా చేయూత అందించారు. మేడిపల్లి నక్కర్త జెడ్పీ హైస్కూల్ 1999 – 2000 ఎస్ఎస్సి బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు.. రోడ్డు ప్రమాదానికి గురైన తమ స్నేహితునికి అండగా నిలిచి ఔదార్యం చాటుకున్నారు. మేడిపల్లికి చెందిన సురిగి యాదయ్య గత నెల 17న గడ్డ మల్లయ్య గూడకు చెందిన తన స్నేహితుడి ఇంటికి బోనాల పండుగ నిమిత్తం వెళ్ళాడు. సాయంత్రం తిరిగి స్కూటీపై నగరానికి వెళ్తుండగా గుణగల్ ఆగపల్లి మధ్యలో కారు ఢీకొనడంతో తలకు బలమైన గాయాలయ్యాయి. దీంతో యాదయ్య నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. యాదయ్య విషయం తెలుసుకున్న యాదయ్యతో విద్యనభ్యసించిన ఇరుగుపొరుగు గ్రామాల స్నేహితులంతా మిత్రుడిని ఎలాగైనా ఆదుకోవాలని సంకల్పించారు. బాధితుడు యాదయ్యను ఆసుపత్రిలో సోమవారం స్నేహితులంతా కలిసి పరామర్శించి ధైర్యపరిచారు. అనంతరం వారంతా కలిసి పోగుచేసిన రూ. 1, 75,000లు వైద్య ఖర్చుల నిమిత్తమై ఆర్థిక సహాయంగా కుటుంబీకులకు అందజేశారు. స్నేహితుడు ఎవరైనా ఆపదలో ఉంటే ఆదుకోవడానికి తాము ఎప్పుడు సిద్ధంగా ఉంటామని చెప్పారు. తమ ఆర్థిక సాయం ద్వారా యాదయ్య త్వరగా కోలుకోవాలని వారంతా ఆకాంక్షించారు. వరికుప్పల సుధాకర్ , కలకొండ అంజయ్య , వేణుగోపాల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, బోజయ్య, కొండల్ రెడ్డి, రాజు, ప్రభాకర్, కిరణ్ కుమార్, యాదగిరి గౌడ్, ముత్యాలు, వెంకటేష్ తదితరులు సాయం అందించిన వారిలో ఉన్నారు.

## ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డికి వినతి పత్రం అందజేసిన సిఐటియు స్థానిక మహిళ జిల్లా కన్వీనర్ కవిత

### - కందుకూరు మండలం కన్వీనర్ శ్రీనివాస్



**మహేశ్వరం, సెప్టెంబర్ 15, (ప్రజా జ్యోతి)** అంగన్వాడి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మాజీ మంత్రి ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డికిసిఐటియు స్థానిక మహిళ జిల్లా కన్వీనర్ కవిత కందుకూరు మండలం కన్వీనర్ శ్రీనివాస్ వినతి పత్రం అందజేశారు. అంగన్వాడి మహేశ్వరం ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే సబిత ఇంద్ర రెడ్డి ని కలిసి మెమోరడం ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే స్పందిస్తూ అంగన్వాడి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని అసెంబ్లీలో మాట్లాడతాను అన్నారు. మెమోరెండా ఇచ్చిన అనంతరం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు ముందు రాస్తారోకో చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు స్థానిక మహిళ జిల్లా కన్వీనర్ కవిత కందుకూరు మండలం కన్వీనర్ శ్రీనివాస్, మండల నాయకులు శేఖర్, ప్రాజెక్టు లీడర్స్ లక్ష్మీ, సుమతి, తేజ రాణి రాధిక బాలమని అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వాద్ మసాలా నూతన టీవీసీలో ప్రముఖ హీరో నాని




**ముషీరాబాద్, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)** : నేచురల్ స్టార్ నాని నటించిన 'దమ్మమీదే, స్టార్ మీరే' పేరుతో నూతన ప్రచార కార్యక్రమాన్ని ఐటిసి ఆశీర్వాద్ మసాలా ప్రారంభించిందని ఐటీసీ లిమిటెడ్ వద్ద స్పైసెస్, ఫుడ్స్ డివిజన్ బిజినెస్ హెడ్ పియూష్ మిశ్రా శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్ర తెలంగాణ వాసుల జంట అభిరుచులు దమ్దార్ ఆహారం, సినిమాను వేడుక జరుపుతోన్న, ఈ ప్రచారం గృహిణులను లక్ష్యంగా చేసుకుంటుందని అన్నారు. సూపర్ స్టార్ గుర్తింపుతో వారి పాకశాస్త్ర ప్రావీణ్యాన్ని ప్రశంసిస్తుందన్నారు. ఈ ఉత్సాహం స్మార్ట్‌ఫోన్‌ల నుండి వెండితెరకు పయనిస్తోందని, పోటీలో విజేతగా నిలిచిన వారు అసలైన సినిమా థియేటర్ ప్రకటనలలో నానితో కలిసి కనిపించనున్నారన్నారు. దమ్మమీదే, స్టార్ మీరే అనేది కేవలం ట్యాగ్‌లైన్ కాదని, ఇది ఒక ప్రచార ఉద్యమంగా తీర్చిదిద్దినట్టు చెప్పారు. గృహిణులుగా ఉన్న మహిళలు గుర్తింపు కోసం అడగరు, వారు స్ఫూర్తినిస్తారని తెలిపారు. ఈ ప్రచారంతో ఆశీర్వాద్ మసాలా వారి బలం, దయ, అచంచలమైన స్ఫూర్తిపై దృష్టి సారిస్తోందన్నారు. నిజమైన మాయాజాలం తెరపైనే కాదు, ప్రతి ఇంట్లోనూ కనిపిస్తోందని నిరూపిస్తుందని, జూన్‌లో ప్రారంభించినప్పటి నుండి ఈ ప్రచారం యొక్క ఏఐ ఆధారిత వాట్సాప్ బాట్ ఇప్పటికే 1 లక్ష మందికి పైగా అభ్యర్థులను ఆకర్షించిందని అన్నారు.

## వికలాంగులకు వెంటనే రూ 6 పెన్షన్ పెంచాలి

### -తాసిల్దార్ కార్యాలయం ముందు వికలాంగుల మహా ధర్నా



**తాండూర్ సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి:–** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికాంంలోకి వచ్చిన వెంబడి వికలాంగులకు రూ 6వేల పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చిన ప్రకారం వెంటనే వికలాంగుల పెన్షన్ పెంచాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకుడు నర్సిములు మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రోజు తాండూర్ తాహశీల్దార్ కార్యాలయం ముందు ఎం ర్ పి ఎస్, ఎం ఎస్ పి ఆధ్వర్యంలో వికలాంగుల సంఘంతో కలిసి మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వికలాంగుల హక్కుల పోరాట సమితి, చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి, ఆధ్వర్యంలో తాహశీల్దార్ తార సింగ్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ తాండూర్ పట్టణ అధ్యక్షులు బలరామ్ మాదిగ, కార్యదర్శి రవి మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకుడు ఎ సుందర్ రాజ్ మాదిగ, చందు మాదిగ, గజలప్ప, రాజసింగ్, నారాయణ రెడ్డి, అశోక్ రాజు, రాజశేఖర్, యాదయ్య, కాజ పాషా, సుశీలమ్మ, గౌరమ్మ, భాగ్యలక్ష్మి, బిమమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మార్చిన రీజినల్ రింగ్ రోడ్ అలైన్మెంట్ నీ వెంటనే వెనక్కితీసుకోవాలి

### -రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దుబ్బాక రామచందర్

### -రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కానుగుల వెంకటయ్య



**మహేశ్వరం, సెప్టెంబర్ 15, (ప్రజా జ్యోతి)** రీజనల్ రింగ్ రోడ్ అలైన్ మెంట్ నీ తక్షణమే మార్చాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దుబ్బాక రామచందర్ డిమాండ్ చేశారు. కందుకూరు మండల కేంద్రంలో రీజనల్ రింగ్ రోడ్ భూ నిర్వాసితులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి స్థానిక ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని చేపట్టి అనంతరం ఆర్డీవో గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దుబ్బాక రామచందర్ మాట్లాడుతూ వందల ఎకరాలు ఉన్న భూస్వాముల భూములను కాపాడడం కోసం పేద సన్న చిన్న కారు రైతుల భూములను రీజనల్ రింగ్ రోడ్డు పేరుతో ఆక్రమించుకోవడం దౌర్జన్యమని వివరించారు. కావాలనే పేద రైతుల భూములను కోల్పోయేలా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అలైన్మెంట్ మార్చిందని తక్షణమే పాత అలైన్ మెంట్ విధానాన్ని అమలు చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే రైతుల ప్రభుత్వం అని పేదల ప్రభుత్వమని చెబుతూనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద రైతుల భూములను లాక్కోవడం దౌర్జన్యమని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి 2013 భూ సేకరణ చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా మొదట ప్రతిపాదించిన అలైన్మెంట్ ని అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతు సంఘం ఆధ్వర్యంలో భూ నిర్వాసితులను ఏకం చేసి రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కానుగుల వెంకటయ్య, ప్రజాసంఘాల నాయకులు గుమ్మడి కురుమయ్య, పిప్పళ్ల శివశంకర్, అంకగళ్ల కుమార్, జంగారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ గడిగ వెంకటస్వామి, గర్విపల్లి మాజీ ఎంపిటిసి లక్ష్మయ్య, చెన్నంపల్లి మాజీ సర్పంచ్ పబ్బతి శ్రీను, భూ నిర్వాసితులు యాదయ్య వెంకటయ్య, కృష్ణయ్య, నిర్మల, సువర్ణ లక్ష్మయ్య, శంకర్ చెన్నారెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, చిట్టెమ్మ, యాదమ్మ, పరంధాములు, నారాయణ, పర్వత్ రెడ్డి, మధుకర్ రెడ్డి, భారతమ్మ రాములమ్మ యాదిరెడ్డి, రమేష్ బాబు, శ్రీనివాసు, శ్రీరాములు మల్లయ్య, ముత్యాలమ్మ, నరసమ్మ, శంకరయ్య, శీను, చెన్నయ్య, తుల్జా వాసురాం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# లెనిన్ నగర్ ఆఫీసు వద్ద జాతీయ జెండాను ఎగరేసిన జాతీయ నాయకులు మాజీ ఎంపీ అజిష్ పాషా

### - సిపిఐ పార్టీ బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందంగారి చంద్రశేఖర్ రెడ్డి



**మహేశ్వరం, సెప్టెంబర్ 15, (ప్రజా జ్యోతి)** 79వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా బాలాపూర్ మండల్ లెనిన్ నగర్ ఆఫీసు వద్ద జాతీయ జెండాను ఎగరేసి సిపిఐ పార్టీ జాతీయ నాయకులు మాజీ ఎంపీ అజిష్ పాషా, సిపిఐ పార్టీ బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందంగారి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మనకు బ్రిటిష్ వారి నుంచి విముక్తి జరిగిన సందర్భముగా ప్రతిసంవత్సరం పంద్రాగస్టు కు భారతదేశ ప్రజానికం సంబరాలు చేసుకుంటూ స్వసంత్రం కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరులను స్మరిస్తూ వారు చేసిన త్యాగాల ఫలం స్వేచ్ఛ వాయువులు పీల్చు కుంటున్న భారతదేశం బ్రిటిష్ వాళ్ళ ఆగడా లను తట్టుకోలేక మహాత్మా గాంధీ సర్దార్ వల్లభాయ్ పటేల్ భగత్ సింగ్ సుభాష్ చంద్రబోస్ అడివిలో వేగుచుక్క అసమాన్యుడు, ఎలాంటి అవరోధానైన అవలీలంగా తన మేధస్సుతో తెలుగువీర లేవరా దీక్షబూన్ని సాగర అను నినాదాన్ని ప్రపంచానికి చాటి మన అందరి మనసులో దేశభక్తిని నింపిన అల్లూరి సీతారామరాజులాంటి ఎందరో యోధాను యోధులు బ్రిటిష్ వాళ్లు మన దేశాన్ని వదిలి పెట్టి వెళ్లే అంతవరకు పోరాడిన వీరుల త్యాగాలను తలుచుకుంటూ వారు మనకు ఇచ్చిన ఈ స్వేచ్ఛ స్వతంత్రాన్ని ప్రతి పౌరుడు దేశాభివృద్ధికి పాటుపడాలని, దేశమంటే మట్టి కాదు దేశమంటే మనుషులోయ్ అన్న గురుజాడ అప్పారావు గారి సందేశాన్ని మనందరం పాటించాలని, ప్రస్తుత రాజకీయ అసమానత అభివృద్ధి లేక దేశం వెనకడుగువేస్తున్న విషయాన్ని అందరూ భారతీయులు గమనిస్తూ ఉన్నారు అవసరము వచ్చినప్పుడు దేశం కోసం ఎలాంటి త్యాగానికైనా సిద్ధపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు పిచ్చిరాజు, మండల సహాయ కార్యదర్శి జటావత్ రెడ్యా నాయక్, మండల మహిళా కార్యదర్శి బి యాదమ్మ యాదవ్, అంజయ్య శత్రు నాయక్, శ్రీను నాయక్, దత్తు నాయక్, సుశీల, రమేష్ సలీం తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్ల పెంపుకై ప్రభుత్వంపై యుద్ధానికి సన్నద్ధం కావాలి

### - విహెచ్పిఎస్, ఎమ్మార్పీఎస్ నాయకుల డిమాండ్

### - విహెచ్పిఎస్, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మహా ధర్నా

### - పింఛన్ల పెంపు కోరుతూ డిప్యూటీ తహసిల్దార్ కు వినతి

### - పింఛన్లు పెంచకపోతే సత్తా ఏమిటో చూపిస్తాం



**యాచారం, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):** ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పింఛన్లు పెంచుతామని చెప్పి పింఛన్లు పెంచకపోవడంపై కాలయాపన చేస్తూ పింఛన్ల పెంపుపై నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తుందని పలువురు విహెచ్పిఎస్, ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు పింఛన్ల పెంపు కోసం కొత్త పింఛన్ల మంజూరి కోసం విహెచ్పిఎస్, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్ కార్యాలయం వద్ద పింఛనుదారులంతా మహాధర్నా చేపట్టి డిప్యూటీ తహసిల్దార్ సాగర్ కు వినతి అందజేశారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే దాదాపు 22 నెలలు గడుస్తున్నా పింఛన్లు పెంచకపోవడం ఏమిటని ప్రశ్నించారు. పింఛన్లు పెంచి కొత్త పింఛన్లు మంజూరు చేసి అండగా నిలవాల్సిన ప్రభుత్వం వారి పట్ల చిన్నచూపు ప్రదర్శిస్తుందని ఇందుకు పింఛన్లు పెంచకపోవడమే నిదర్శనం అన్నారు. కొత్త పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకొని ఏళ్లుగా పెండింగ్లో ఉన్న పింఛన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పింఛనుదారుల సంక్షేమాన్ని విస్మరించి ఇలానే కాలయాపన వహిస్తే ప్రభుత్వంపై పింఛన్లు పెంచేదాకా కదలం వదలం అన్న నినాదంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై పింఛనుదారులంతా యుద్ధానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలలోపు పింఛన్లు పెంచకపోతే పింఛనుదారుల సత్తా ఏమిటో చూపుతామని అన్నారు. మహా ధర్నాలో విహెచ్పిఎస్ మండల అధ్యక్షుడు దేరంగుల ఈశ్వర్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మూలి మహేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు మంద లింగం మాదిగ, విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షుడు యాచారం జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి టీచర్ల సమస్యలు పరిష్కరించకుంటే మా ఉసురు ఈ ప్రభుత్వానికి తగులుతుంది

## అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కొడంగల్ లో సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడి బషీరాబాద్ పోలీస్ స్టేషన్ ముందు అంగన్వాడి టీచర్లు ధర్నా





**బషీరాబాద్ సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి** అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సిఐటి ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కొడంగల్ సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడి సందర్భంగా పోలీసులు అరెస్ట్ చేసి అక్కడినుండి బషీరాబాద్ పోలీస్ స్టేషన్ అంగన్వాడీ టీచర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి విజయలక్ష్మి, నారాయణపేట జిల్లా సిఐటియు కార్యదర్శి బలరామును, తాండూరు ప్రాజెక్ట్ ప్రెసిడెంట్ ఏం బాలమణి, కొడంగల్, మద్దూర్, వికారాబాద్, దామరగిద్ద, కోస్గి నారాయణపేట, మండలాల నియోజకవర్గం నుంచి సుమారు 60 మంది అంగన్వాడి టీచర్లు హెల్పర్లు కొడంగల్ నుంచి బషీరాబాద్ పోలీస్ స్టేషన్ కు బస్సుల్లో తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంలోవారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ లో ఇచ్చిన మాట ప్రకారం గా సమస్యలు పరిష్కారం చేయలేకపోయింది కాబట్టి రాష్ట్ర మొత్తం శాంతియుతంగా తెలంగాణ అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ యూనియన్ సిఐటి ఆధ్వర్యంలో సమస్యలపై కొడంగల్ లో సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడి చేయడం సందర్భంగా మమ్మల్ని పోలీసులు మహిళలని చూడకుండా రోడ్లపై ఈడ్చుకుంటూ బస్సులో ఎక్కించడం జరిగింది మా అంగన్వాడి మహిళల ఉసురు ఈ ప్రభుత్వానికి తలుగుతుందని అన్నారు.ప్రీ పై ప్రైమరీ పీఎం శ్రీవిద్యను అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించాలని అన్నారు. ఎఫ్ ఆర్ ఎస్ కు రద్దు చేయాలి, కాంగ్రెస్ మేనిఫెస్టో 18000 వేతనం ఇస్తామన్నారు, పిఎఫ్ సౌకర్యం కల్పించాలి, రిటైర్మెంట్ జీవో 8 సవరణ కాళీ పోస్టులు భర్తీ చేయాలి, 24 రోజుల సమ్మె వేతనం సమస్యలన్నీ పరిష్కరించాలని వారు పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించి పోలీసులు సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేయడం జరిగింది. అక్కడ వచ్చిన వారిని పేరు నమోదు చేసుకొని మరి వారిని వదిలి పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాండూరు ప్రాజెక్టు ప్రెసిడెంట్ ఎం బాలమణి, వికారాబాద్ విజయలక్ష్మి, నారాయణపేట ప్రెసిడెంట్, శశికళ, స్వరూప, వివిధ నియోజకవర్గం మండలం నుంచి వచ్చిన అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు పెన్షన్ పెంచాలి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కోము శ్రీనివాస్

**కుల్కచర్ల మండలం సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)** కులకచర్ల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల సంఘం ఆధ్వర్యంలో తాసిల్దార్ ఆఫీస్ లో పెన్షన్ దారుల వినతి పత్రం అందజేసిన మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు శ్రీ కొమ్ము శ్రీనివాస్ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణమాదిగ ఆదేశానుసారం, మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన వృద్ధులు , వితంతువులు, వికలాంగుల కు, చేయూత పెన్షన్ దారుల పెన్షన్ 2000 నుండి 4000 ల కు 4000 ఇచ్చే పెన్షన్ 6000 గాను, కండరాల బలహీనత కలిగిన వారికి 15వేల రూపాయలు ఆర్థిక సాయం అందించాలని కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, మండలంలోని ఎమ్మార్వో ఆఫీస్ డిప్టీ తాసిల్దార్ శ్రీ చంద్రశేఖర్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్పీఎస్ నాయకులు ఉపాధ్యక్షులు శ్రీ దూల కాడి మొగులయ్య, ఎంఎస్ఎఫ్ నాయకులు శ్రీ శివాజీ, సీనియర్ నాయకులు శ్రీ కె వెంకటయ్య శ్ నాగని బిచ్చయ్య గ్రామ



ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మేకుల యాదయ్య ఎల్లయ్య మేకుల భీంసేన్ బొవని పుల్లయ్య వృద్ధులు తదితరులు పాల్గొన్నారు...

# వైద్య పరీక్షలు చేయించుకోవాలి



## -కోర్విచెడ్ గ్రామంలో లో టీబీ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించి వైద్యులు

**బషీరాబాద్ సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండల పరిధిలోని కోర్విచెడ్ గ్రామంలో సోమవారం రోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో టీబీ, ముక్త అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు వైద్యులు. ఈ సందర్భంగా క్షయవ్యాధి, రక్తపోటు, హెచ్ఐవి, ధూమపానం, మధుమేహం వంటి వ్యాధులపై డాక్టర్స్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ. టీబీ లక్షణాలు ఉన్నవారిని ఎక్స్రే పరీక్షకు 15 మందికి పంపించినట్లు తెలిపారు. 15రోజులకు పైబడిన వారికి దగ్గు, ఆయాసం, ఛాతినొప్పి, జ్వరం, బరువు తగ్గుట వంటి లక్షణాలు ఉన్నవారు తప్పని సరిగా తెమడ పరీక్ష చేయించుకోవాలని సూచించారు. హెచ్ఐవీ ఉన్న ప్రతి ఒక్కరు తెమడ పరీక్ష చేయించుకోవాలని అన్నారు. ఇందులో భాగంగా హెచ్ఐవి పరీక్షలు కూడా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పి హెచ్ సి డాక్టర్స్, ఎం ఎల్ హెచ్ పిమౌనిక, గౌరూత, అనిత,దుర్గ. ఏఎన్ఎం నిర్మలా, ఆశాకార్యకర్తలు వై ఆర్ జి కేర్ జోనల్ సూపర్వైజర్ బి రాములు, క్లస్టర్ లింక్ వర్కర్ శేఖర్, టీబిసుప్రవైజర్ కృష్ణగ్రామ సెక్రెటరీ శేఖర్, ఆశ వర్కర్లు, సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చారు

## చౌడాపూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మొగుళ్ళపల్లి మొగులయ్య



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 15** : వికారాబాద్ జిల్లాచౌడాపూర్ మండల కేంద్రంలోతాసిల్దార్ కార్యాలయం ముట్టడి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మొగుళ్ళపల్లి మొగులన్న మాదిగ ఆధ్వర్యంలోవికలాంగుల పెన్షన్ 6వేల, వృద్ధులు,వితంతువులు,ఒంటరి మహిళలకు 4వేల,కండరాల బలహీనత గళ్ళ వారికి 15వేలు పెన్షన్ పెంచాలని.కాంగ్రెస్ ప్రభుత్వ వికలాంగులకు,చేయూత పెన్షన్ దారులకు ఇచ్చిన హామీ నెరవేర్చాలి. పెన్షన్లు పెంచేవరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం ఆగదు. చౌడాపూర్ మండల తాసిల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ మహా ధర్నా సోమవారం ఎమ్మార్పీఎస్,వికలాంగుల హక్కుల పోరాట సమితి,చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి,ఆధ్వర్యంలో వికలాంగుల పెన్షన్ 6వేలకి,చేయూత పెన్షన్ దారుల పెన్షన్లు 4వేలకి,కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ చౌడపూర్ మండల తాసిల్దార్ కార్యాలయం ముందు మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెన్షన్ దారుల పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మొగుళ్ళపల్లి మొగులన్న మాదిగ చౌడాపూర్ మండలం అంబేద్కర్ సంఘాల అధ్యక్షులు పరిగి అశోక్,మహేష్,లింగం,చంద్రమౌళి,మొలిగిద్ద ప్రసాద్,పరిగి భరత్ కుమార్ నర్సింలు,పెన్షన్ దారులు జంగయ్య,బాలయ్య,నర్సింలు,మహిళాలు,పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి వికలాంగులకు చేయూత పెన్షన్ దారులకు ఇచ్చిన హామీనీ వెంటనే అమలు చేయాలని పిలుపునిచ్చారు,

# త్రాగు నీటి సమస్య పరిష్కరించాలి.కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య



**యాలాల్ సెప్టెంబర్ 15**ఈ రోజు యాలాల మండల పరిషత్ కార్యాలయం నందు ప్రజావాణిలో కెవిపిఎస్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరిగింది.

ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా లోని యాలాల మండలంలో గత వారం రోజుల నుండి మిషన్ భగీరథ త్రాగునీరు రాక మండలంలోని ప్రజలందరూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నార ు.గ్రామాలలో మిషన్ భగీరథ త్రాగునీరు రాకపోతే వివిధ గ్రామాలలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా మండల పరిషత్ అభివృద్ధి అధికారి గాని,ఆర్డబ్ల్యూఎస్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే మండలంలోని ప్రజలందరూ త్రాగునీరు కోసం ఇబ్బందులు గురవుతున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎంపీడీవో గారు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు నీల్ల కోసం తక్షణమే చర్యలు తీసుకొని త్రాగునీటి సమస్య పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డివ ాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో మండలంలోని మహిళలని ప్రజలందరినీ ఐక్యం చేసి ఎంపీడీవో ఆఫీసుని ముట్టడిస్తామని, హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు మెట్లి కృష్ణ,మలిగేరి నర్సిములు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## నరేంద్ర మోడీ జన్మదినాన్ని ఘనంగా జరుపుకుందాం -జిల్లా ప్రధాన కార్యదర్శి పెంటయ్య గుప్తా



**పరిగి, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి)** :నేటి యువతకు ఆదర్శనీయునిగా తన జీవితాన్ని దేశానికి అంకితం చేస్తున్నటువంటి తన డెబ్బై ఐదు సంవత్సరాల కాలాన్ని జాతికి అంకి తం చేసినటువం టి చరిత్రలో నిలిచిన గొప్ప వ్యక్తి నరేంద్ర మోడీ అని జిల్లా ప్రధాన కార్య దర్శి పెంటయ్య గుప్తా అన్నారు. నరేంద్ర మోడీ 75 వ జన్మదినాన్ని 17 సెప్టెంబర్ న ఘ నంగా నిర్వహించబోతున్నట్లు పెంటయ్య గుప్తా తెలిపారు. ఈ కార్యక్రమం లో భాగ ంగాపరిగి పట్టణ, మండల శాఖ తరపున రక్తదాన శిబిరం ను సత్తిరాజు హాస్పిటల్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేయడం జరిగిందని, అదే విధంగా కోడంగల్ చౌరస్తాలో ప్రధాని యొక్క భారీ కటౌట్ తో సంబరాలు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్య క్రమంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నరేంద్ర మోడీ అభిమానులు అందరు కూడా పెద్ద సంఖ్యలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా జిల్లా ప్రధాన కార్యదర్శి పెంటయ్య గుప్తా, పరిగి పట్టణ అధ్యక్షులు బాలకృష్ణ రెడ్డి, పరిగి మండల అధ్యక్షురాలు నేరేటి అనసూయ కోరారు.

# సీఎం ఇంటి ముట్టడిని అడ్డుకున్న పోలీసులు

**-పలువురిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలింపు**



**తాండూర్ సెప్టెంబర్ 15 ప్రజాజ్యోతి:** – రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడి టీచర్లకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డి ఇంటి ముట్టడి కార్యక్రమాన్ని తాండూర్ పట్టణ పోలీసులు అడ్డుకున్నారు. సోమవారం రోజు వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం లోని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసానికి బయలుదేరిన అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్, సిపిఎం కార్యకర్తలను పట్టణ పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అంగన్వాడీ టీచర్లు, వర్కర్ల న్యాయం కోసం పోరాటం చేసేందుకు అంగన్వాడీ టీచర్లను అడ్డు కోవడం హక్కులను కాల రాయడమేనని సిపిఎం నాయకుడు శ్రీనివాస్ విమర్శించారు. ఎన్నో ఏండ్లుగా అంగన్వాడి టీచర్స్, వర్కర్లతో వెట్టి చాకిరి చేయించుకుంటూ సరైన వేతనం కూడా ఇవ్వలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పలువురు అంగన్వాడీ టీచర్లు వర్కర్లు ఉన్నారు.

# వృద్ధులకు వికలాంగులకు పెన్షన్ పెంచాలి

**ఉపతాసిల్దార్ కి వినతిపత్రం అందించిన ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు**



**బషీరాబాద్ సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి** వృద్ధులకువికలాంగులకు వితంతువులక ు పెన్షన్ పెంచాలనిబషీరాబాద్ మండల కేంద్రంలో సోమవారం రోజు బషీరాబాద్ ఉప తహసిల్దార్ రుక్సానా బేగంకు వినతిపత్రం అందించిన బషీరాబాద్ మండలం ఇంచార్జి బి కృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి గజ్జల ప్రవీణ్ కుమార్. వికలాంగుల పోరాట సమితి జిల్లా కోఆర్డినేటర్ రాజు గౌడ్, వికలాంగుల మండల అధ్యక్షులు నరసింహులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం వెంటనే పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేశారు. పెన్సన్ పెంచకపోతే పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఇంకా ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని అన్నారు. ఈనెల ఆఖరిలోపు పెన్షిన్లు పెంచకపోతే ధర్నాలు కూడా చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సి రవి, కరీం, నారాయణ, జయ శ్రీ ,జెన్నమ్మ, వెంకటమ్మ బసమ్మ మొబ్బమ్మ, వివిధ గ్రామాల నుంచి వచ్చిన వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయునికి సన్మానం

**బషీరాబాద్ సెప్టెంబర్ 15 ప్రజాజ్యోతి** ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేఖర్ సార్ అన్నారు బషీరాబాద్ మండల కేంద్రంలో బ్రిలియంట్ స్కూల్లో సోమవారం రోజు పాఠశాల ప్రధానోఉపాధ్యాయులకు శేఖర్ సార్ కు, పాఠశాల ఉపాధ్యాయుల సిబ్బంది ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు కులకర్ణ, టీచర్స్ , పాఠశాల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు



# సైబర్ క్రైమ్ పై ప్రజలకు అవగాహన కల్పించాలి

జిల్లా ఎస్పీ,కే,నారాయణ రెడ్డి,
- ధారూర్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ కే, నారాయణ రెడ్డి,
- పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదును సకాలంలో స్వీకరించి విచారణను వేగవంతం చేయాలి,
- ప్రజలతో మర్యాదపూర్వకంగా మెలగాలన్నారు,
- వికారాబాద్ జిల్లా ఎస్పీ కే, నారాయణ రెడ్డి,
- పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటిన ఎస్పి,







**ధారూర్ సెప్టెంబర్ 15(ప్రజా జ్యోతి)** వార్షిక తనిఖీలలో భాగంగా సోమవారం వికారాబాద్ జిల్లా ఎస్పీ కే,నారాయణ రెడ్డి,ధారూర్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా,ఎస్పీ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. పరిసరాల పరిశు భ్రత,నిర్వహణపై ఎస్పీ సంతృప్తి వ్యక్తం చేశారు. ఎస్పీ పోలీస్ స్టేషన్ సంబంధిత పత్రాలు స్వయంగా పరిశీలించారు. రికార్డుల నిర్వహణ పద్ధతులు,కేసుల పురోగతి, పెండింగ్ లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రికార్డుల డిజిటలైనేషన్ స్థితిని కూడా ఆయన సమీక్షించారు. రికార్డుల తనిఖీ అనంతరం ఎస్పీ పోలీస్ స్టేషన్ సిబ్బందితో సమావేశమయ్యారు, ఈ సమావేశంలో సిబ్బంది పనితీరు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రజలతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాల్సిన ఆవశ్యకతపై చర్చించారు. విధుల్లో నిబద్ధత,రికార్డులను ఎఫ్ఆర్ లు, కేస్ డైరీలు,ఇతర పరిపాలనా నిజాయితీ అత్యంత ముఖ్యమని ఎస్పీ వారికి గుర్తు చేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో శాంతిభద్రతలను కాపాడటానికి పోలీసులు నిరంతరం కృషి చేస్తూన్నారని ముఖ్యంగా చోరీలు, సైబర్ నేరాలు,మహిళలపై జరిగే నేరాలను అరికట్టడానికి పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా సైబర్ నేరాలను అరికట్టొచ్చని. ఆత్మ హత్యలను రోడ్డు ప్రమాదలను గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు. ప్రజలతో పోలీసులు మర్యాదగా, స్నేహపూర్వకంగా వ్యవహరించి,వారి సమస్యలను తెలుసుకొని సమస్యలను సత్వరమే పరిష్కరించడం జరుగుతుందని పోలీస్ స్టేషన్ వచ్చే ప్రతి ఫిర్యాదును సకాలంలో స్వీకరించి,విచారణను వేగవంతం చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. యువత మంచి భవిష్యత్ ను నాశనం చేసే గంజాయి,ఇతర మాదక ద్రవ్యాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నిందితులను గుర్తించి,వారిపై పీడీ చట్టం క్రింద కేసులు నమోదు చేయాలని సూచించారు. మైనర్ బాలికలపై అఘాయిత్యలను ఆరికట్టుటకు ప్రజలలో అవగాహన కల్పించాలని సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎస్పీ తెలిపారు. ఈ తనిఖీ పోలీస్ వ్యవస్థలో పారదర్శకతను, జవాబు దారీతనాన్ని పెంచడానికి దోహద పడుతుందని ఎస్పీ పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని ఆయన తెలిపారు. ఎస్పీకి ధారూర్ సిఐ రఘు రాములు,వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి కి ధారూర్ ఎస్ఐ ఎస్,రాఘవేందర్ పూల బొకేలు అందించి స్వాగతం పలికారు. ఈ కాం ్యక్రమంలో వికారాబాద్ సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి,ధరూర్ సిఐ రఘు రాము లు,ధారూర్ ఎస్ఐ ఎస్,రాఘవేందర్,ఎస్ఐ 2 గోపాల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**మోమిన్ పేట్ సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి** కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతునాయని మార్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం నాడు మోమిన్ పేట్ మండల కేంద్రంలో ని మండల పరిషత్ కార్యాలయం ముందు లబ్ధి దారులకు సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ప్రజలకు సంక్షేమ పథకం ఫలాలు అందుతున్నారని అన్నారు. తెలంగాణ శాసన సభాపతి స్పీకర్ ప్రసాద్ కుమార్ ప్రతి సహకారముతో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లాలని అన్నారు. గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు, ఉచిత విద్యుత్, రుణమాఫీ. రైతుబంధు, ఉచిత బస్సు ప్రయాణం పై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన 20 మంది లబ్ధి దారులకు 10 లక్షల 37 వేయిల విలువ గల చెక్కులను అందజేశారు. ఈ కార్య క్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ యాదవ్. సీనియర్ నాయకులు సుభాష్ గౌడ్. సురేందర్. సత్యనారాయణ. మహేందర్ చారి. గిరిసింగ్. వెంకటయ్య. సంగమేశ్వర్. వెంకటయ్య. నర్సింలు. నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు